


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
జిల్లాల అనుబంధం




సంపుటి - 04 సంచిక - 237 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 24 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-

# వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు విధానం



- పైలెట్ ప్రాజెక్టుగా అమలుకు నిర్ణయం
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం ఆదేశాలు

**హైదరాబాద్ అక్షర విజేత,**
రాష్ట్రంలో కుటుంబ డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిజిటల్ కార్డులపై మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రతి నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఓ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 'వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు' విధానం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రేష న్, ఆరోగ్య సేవలతోపాటు సంక్షేమ పథకాలన్నీ ఒకే కార్డు ద్వారా అమలు చేసేలా ప్రణాళిక చేస్తోంది. కుటుంబ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా సంక్షేమ పథకాలు పొందేలా ప్రణాళికలు వేయాలని సీఎం సూచించారు. డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యులందరి హెల్త్ ప్రొఫైల్ పొందుపరిచి, దాని ద్వారానే ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అర్హులందరికీ కుటుంబ డిజిటల్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని, దీని కోసం జిల్లాల వారీగా ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. రాజస్థాన్, హరియాణా, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఉత్తర తెలంగాణ వర ప్రదాయిని కాళేశ్వరం

- అవగాహన లేకుండా మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు
- మాజీఎంపి వినోద్ కుమార్ విమర్శలు



**కరీంనగర్ అక్షర విజేత,**
ఉత్తర తెలంగాణ వర ప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై మాజీ బీఆర్‌ఎస్ ఎంపీ వినోద్ కుమార్ మండిపడ్డారు. ఏదైనా మాట్లాడే ముందు.. అవగాహనతో మాట్లాడాలని వినోద్ కుమార్ కాంగ్రెస్ నేతలకు సూచించారు. కరీంనగర్‌లో కౌశిక్ రెడ్డి తదితరులతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ మంత్రులు, నాయకులు అవగాహనరాహిత్యంతో మాట్లాడుతున్నారని వినోద్ కుమార్ మండిపడ్డారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలే అన్న అవగాహనతోనే కాంగ్రెస్ నాయకులు ఉన్నారని పొన్నం ప్రభాకర్ మాటల్లో తెలుస్తున్నదని వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఇంతకంటే అవగాహనారాహిత్యం మరొకటి ఉండదు. కాళేశ్వరంలో నిర్మించిన వందలాది కాంపోనెంట్స్‌లో ఈ మూడు బ్యారేజీలు కూడా ఉన్నాయి తప్ప అవే కాళేశ్వరం ప్రాజెక్టు కాదు. కాళేశ్వరం స్వరూపాన్ని పొన్నం ప్రభాకర్‌కు, అతని సహచరులకు మరొక్కసారి వివరించాల్సిన అవసరం ఉన్నదని వినోద్ కుమార్ తెలిపారు. బ్యారేజీలు, జలాశయాలు, గ్రావిటి కాలువలు, పైప్ లైన్లు, సొరంగాలు, భూగర్భ పంప్ హౌజ్ లు, సర్జ్ పూల్స్, విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్లు.. ఇవన్నీ కలిపితే ఒక ప్రాజెక్టు తయారవుతుందని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ప్రయోజనాలు 20 జిల్లాల్లో విస్తరించి ఉండడం, కొత్త ఆయకట్టు, స్థిరీకరణ కలుపుకొని మొత్తం 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యమన్నారు. తాగునీటి అవసరాల కోసం 40 టీఎంసీలు, పారిశ్రామిక అవసరాల కోసం 16 టీఎంసీలు సరఫరా చేసే విధంగా ప్రాజెక్టుల రూపకల్పన జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రతిపాదించిన ప్రాణహిత ? చేవెళ్ళ ప్రాజెక్టులో మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 14 టీఎంసీలు మాత్రమే అని వినోద్ కుమార్ గుర్తు చేశారు. 160

## రంగారెడ్డి జిల్లా చెరువులపై దృష్టి

- చెరువుల కబ్జాలను పరిశీలించిన హైడ్రా





2

## పదేళ్ల పాలనలో వైద్యవ్యవస్థ సర్వనాశనం

- కెటిఆర్ విమర్శలపై మంత్రి దామోదర్ ఎదురుదాడి



2

## ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి ఇంటిపై దాడి

- కాంగ్రెస్ తొత్తులుగా పోలీసులు
- ఎపి తరహాలో వారికి శిక్షలు తప్పవు
- హరీష్ రావు తీవ్ర హెచ్చరికలు



2

## దేవాలయాలకు విజయ డెయిరీ నెయ్యి - గుత్తా అమిత్



**హైదరాబాద్ అక్షర విజేత,**
రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు విజయ డెయిరీ నెయ్యినే సరఫరా చేస్తామని తెలంగాణ డెయిరీ డెలవప్‌మెంట్ సొసైటీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాల సేకరణ రేటును మూడు సార్లు రూ. 12.48 రూపాయలు పెంచారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాల సేకరణ రేటు పెంచడంతో పాల సేకరణ గణనీయంగా పెరిగిందన్నారు. ఇక నుంచి విజయ డెయిరీ పాల అమ్మకాలు మరింత పెంచడానికి రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు, సంక్షేమ హాస్టళ్లకు, పాఠశాలలకు, జైళ్లు, హాస్పిటల్స్‌కు అవసరమైన పాలు, పాల పదార్ధాలు సరఫరా చేస్తామని పేర్కొన్నారు. అలాగే పెండింగ్ పాల బిల్లులను కూడా త్వరలోనే చెల్లిస్తామని ఆయన చెప్పారు.

# ఎమ్మెల్యే సునీత ఇంటిపై దాడి దారుణం

- వరుస దాడుల వెనక కాంగ్రెస్ కుట్రలు
- ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘాటు విమర్శలు





హైదరాబాద్ అక్షర విజేత,
ఈ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. గూండా రాజ్యం నడుస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హక్కులను పూర్తిగా కాలరాస్తుందని మండిపడ్డారు. నర్సాపూర్ గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మొన్న సిద్దిపేటలో నా కార్యాలయం మీద దాడి కావచ్చు, హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, నిన్న సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, రాష్ట్రంలో గూండాయిజం రాజ్యాన్ని తలపించే విధంగా పరిపాలన సాగుతుంది అని హరీశ్‌రావు తెలిపారు.తెలంగాణకున్న మంచి పేరును మంటగలిపి.. ఈరోజు బీహార్‌లాగా తెలంగాణను మారుస్తున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నిన్న సునీతా లక్ష్మారెడ్డి ఇంటిమీద జరిగిన దాడి కాంగ్రెస్ నాయకత్వం ప్రోత్సాహంతో జరిగిన దాడి అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే మాటలు రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలను ప్రతిపక్షాల మీద దాడి చేసే విధంగా ప్రోత్సహించినట్లు ఉన్నాయి. ఎమ్మెల్యే నివాసంలో లేనప్పుడు ఉద్దేశపూర్వకంగా దాడి చేయాలని, ఎమ్మెల్యే ఇంటి ముందు పటాకులు కాల్చడం, ఇంట్లోకి పటాకులు విసరడం ఇంట్లో ఉన్న వారిపై దాడి చేయడం హేయమైన చర్య అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అప్పుడే ఎస్పీ, ఐజీతో మాట్లాడాను.. వెంటనే కాంగ్రెస్ గూండాలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు దాడి చేశారన్న విషయం వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నది. అంతే కాకుండా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్‌పై కూడా దాడి చేసే ప్రయత్నం చేశారు. హెడ్ కానిస్టేబుల్ చేతిలోని ఫోన్ లాక్కోని నెట్టేస్తే, ఆయన కింద పడిపోయాడు. పోలీసులపై దాడి జరిగినా కేసు నమోదు చేయడం లేదు. కాంగ్రెస్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. దేశంలో తెలంగాణ పోలీసులు అంటే మంచి పేరు ఉండేది కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి పోలీసులను చెడగొడుతున్నారని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. పోలీసు అధికారులు ఒక విషయం గుర్తుపెట్టుకోండి ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి శాశ్వతం కాదు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది.. ఏనాడైనా ఎమ్మెల్యేల ఇంటిపైన దాడి జరిగిందా? ఫిర్యాదు ఇచ్చిన 24 గంటల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయి. కాంగ్రెస్ గూండాల రాజ్యంలో ఎఫ్ఐఆర్ ÷ల్ చేయరు.. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయరు. వెంటనే గోమారంలో దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను అరెస్ట్ చేయాలి. దాడిని ప్రోత్సహించిన వారిపై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్, స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌కి కూడా వెళ్తాం. దాడి చేసిన వారికి శిక్ష పడేదాకా వదిలిపెట్టం అన్నారు. ఇది ప్రజా పాలన కాదు గూండాల పాలన. మా ఓపికకు కూడా ఒక హద్దు ఉంటది. పోలీసులు ఇలాంటి దాడులను కట్టడి చేయడంలో విఫలమైతే రాయలసీమ లాంటి ఫ్యాక్షన్ పరిస్థితులు తెలంగాణలో కూడా వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ ప్రాంతంతో, తెలంగాణ ప్రజలతో మాది పేగు బంధం. ఎక్కడ ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా మేము చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాం. అదేవిధంగా ప్రభుత్వం పోలీసులు కూడా వ్యవహరిస్తే మంచిది. ఇంట్లో చొరబడి దాడి చేసిన వారిని అరెస్టు చేసి రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉందని నిరూపించుకోవాలి. డిజిపి పదవికి గౌరవం తెచ్చే విధంగా చట్టానికి వ్యతిరేకంగా ఎవరు వెళ్లిన వారిని ఉపేక్షించవద్దు అని సూచిస్తున్నాను. ఈ ఘటనపై డీజీపీ వెంటనే స్పందించి దాడి చేసిన వారిని అరెస్ట్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. ఒకవేళ అరెస్టు చేయనట్టయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. మీడియా సమావేశంలో సునీతా లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర తెలంగాణ

## వర ప్రదాయిని కాళేశ్వరం



టీఎంసీల నీటిని ఎత్తిపోసి ఎక్కడ నిల్వ చేసుకుంటారని సీడబ్ల్యూసీ అభ్యంతరం వ్యక్తం చేసింది. మీ ప్రాజెక్టులో నీటి అవసరాలకు, ప్రాజెక్టులో ప్రతిపాదించిన ఆన్‌లైన్ జలాశయాల నిల్వ సామర్థ్యానికి అసలు పొంతనే లేదని చెపుతూ ఆన్‌లైన్ జలాశయాల నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవాలని లేదా కృత్రిమ జలాశయాలు నిర్మించమని సలహా ఇచ్చింది. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టులో నిల్వ సామర్థ్యాన్ని 141 టీఎంసీలకు పెంచుకోవడం జరిగిందని వినోద్ కుమార్ తెలిపారు.

## పదేళ్ల పాలనలో వైద్యవ్యవస్థ సర్వనాశనం

హైదరాబాద్ అక్షర విజేత,
గత పదేళ్లలో నిర్వీర్యమైన వైద్య వ్యవస్థను తాము గాడిలో పెడుతున్నామని మంత్రి దామోదర రాజనరసింహ వెల్లడించారు.కమిటీల పేరుతో భారాస కాలయాపన చేసిందే తప్పు... శాశ్వత పరిష్కారం చూపించలేదని విమర్శించారు. భారాస నిర్లక్ష్యం కారణంగా వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మాతాశిశు మరణాలపై మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలను మంత్రి దామోదర రాజనరసింహ ఖండించారు. ఎక్స్‌లోనే కేటీఆర్‌కు సమాధానం ఇచ్చారు. 2017లో కోఠి ప్రసూతి ఆస్పత్రిలో మూడు రోజుల్లో ఆరుగురు బాలింతలు మృతి చెందారని గుర్తు చేశారు. అదే ఏడాది నిలోఫర్‌లో ఐదు రోజుల్లో ఐదుగురు బాలింతలు మరణించారని పేర్కొన్నారు. 2022లో కుటుంబ నియంత్రణ కోసం చేసిన డీపీఎల్ క్యాంపుల్లో నలుగురు మహిళలు మృతి చెందిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. డీపీఎల్ క్యాంపులో జరిగిన ఘటన కారణంగా మరణించిన వారి పిల్లలు అనాథలయ్యారని.. అప్పట్లో ఆ పిల్లలకు ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్య, ఉద్యోగం, ఇల్లు హామీలు అటకెక్కాయని మండిపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గినట్లు చెప్పారు.

## కెసిఆర్ కుటుంబాన్ని కాపాడుతున్న పొంగులేటి

కాంగ్రెస్ పెద్దలతో కెసిఆర్ లోపాయకారి ఒప్పందం
- బిజెఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపణలు



హైదరాబాద్ అక్షర విజేత,
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతుందే కాంగ్రెస్ పార్టీ అంటూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీ వేణు గోపాల్ దగ్గర కేసీఆర్ కుటుంబం చేసుకున్న ఒప్పందంపై మాట్లాడాలన్నారు. అటు కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలకు, ఇటు రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యవర్తిత్వం చేస్తూ కాపాడుతుంది నిజం కాదా.. కాంగ్రెస్ ఇప్పటి వరకు బీఆర్ఎస్‌పైన ఈడీ విచారణ, సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశాలు ఇవ్వడం లేదు. సీబీఐ విచారణ నేరుగా రాష్ట్రంలో చేయడానికి వీలు లేదని జీవో తెచ్చింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ నా మీద చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా. ప్రజా సమస్యలపై బీజేపీ ఎన్నో పోరాటాలు చేసింది. శాసనసభలో నేను మాట్లాడింది ప్రజలు విన్నారు. రాష్ట్రానికి సీబీఐ వచ్చే రోజు దగ్గర్లోనే ఉంది. ధరణి, కాళేశ్వరం, విద్యుత్‌లతో అనేక అంశాల్లో బీఆర్స్ చేసిన అవినీతి బయటకు రాబోతుంది. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం ప్రతి అంశాన్ని పరిశీలిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తే 24 గంటల్లో సీబీఐ దించుతాం. డ్రామా రావు డ్రామాలు ఆపితే బాగుంటుందని అంటూ మహేశ్వర్‌రెడ్డి దుయ్యబట్టారు. ఇటు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు అప్పగిస్తూ ప్రజా ధనం వృధా చేస్తున్నారని మండిపడ్డారు. దీనికి బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారన్నారు. ఇది ప్రాఫిట్ ఆఫ్ ఇంట్రెస్ట్ అవునా.. కదా అని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో టెండర్లు అన్నీ రాఘవ కంపెనీకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చారని.. ఇంకా కొన్ని మేఘ కంపెనీకి ఇచ్చారని తెలిపారు. ఈ రెండు కంపెనీలకు నాలుగు వేల ఐదు వందల కోట్ల రూపాయల వరకు కాంట్రాక్ట్ వర్క్‌లు ఇచ్చారన్నారు. ఇలా విచ్చల విడిగా కాంట్రాక్టులు ఇచ్చుకుంటూపోతున్న పొంగులేటిని ప్రభుత్వం తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన గంట పాటు మంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, కేటీఆర్‌లకు నేను ఛాలెంజ్ చేస్తున్న.

# చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమే

- దీనిని పోక్సో చట్టంలో చేర్చాలని కేంద్రానికి సూచన
- మద్రాస్ హైకోర్టు తీర్పును రద్దు చేస్తూ సుప్రీం తీర్పు



హైదరాబాద్ అక్షర విజేత,
చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిని చూడటం నేరం కాదని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం, ఆ వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవడం పోక్సో చట్టం కింద నేరమేనని వెల్లడించింది. ఈమేరకు మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం పక్కనబెట్టింది. ఇలాంటి తీర్పునిచ్చి హైకోర్టు ఘోరమైన తప్పిదం చేసిందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి పలు సూచనలు చేసింది. పోక్సో చట్టంలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ అనే పదాన్ని 'చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేటివ్ అండ్ అబ్యూసివ్ మెటీరియల్' అనే పదంతో మారుస్తూ పోక్సో చట్టానికి సవరణలు చేయాలని పార్లమెంట్‌కు తెలిపింది. ఆ సవరణలు అమల్లోకి వచ్చేవరకు దీనిపై ఆర్డినెన్స్ జారీ చేసుకోవచ్చని తెలిపింది. ఇకపై కోర్టులు 'చైల్డ్ పోర్నోగ్రఫీ' పదాన్ని ఉపయోగించవద్దని ఆదేశించింది. చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్‌లోడ్ చేసుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకుడిపై క్రిమినల్ చర్యలను నిలిపివేస్తూ జనవరి 11న మద్రాసు హైకోర్టు ఆదేశాలిచ్చింది. పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం.. చైల్డ్ పోర్నోగ్రఫీని చూడటం తప్పేమీ కాదంటూ ఆ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న 28 ఏళ్ల యువకుడు వీడియోలు చూడటం తప్ప ఏమీ చేయలేదని, వాటిని ఇతరులకూ పంపలేదని పేర్కొంది. పోర్నోగ్రఫీకి అలవాటుపడిన యువతను శిక్షించడం కన్నా వారిని సరైన మార్గం వైపు నడిపించడంపై దృష్టి పెట్టాలని అభిప్రాయపడింది. ఈ తీర్పుపై పలు ఎన్జీవోలు, చిన్నారుల సంక్షేమ సంఘాలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. వీటిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం..

# జర్నలిజం విలువలకు కట్టుబడి ఉండాల్సిందే

- రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించాల్సిందే
- భావస్వేచ్ఛ పరిమితులకు లోబడి కార్యక్రమాలు
- యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుపై రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్ అక్షర విజేత,
జర్నలిజం విలువలకు కట్టుబడి, చట్టబద్ధంగా పనిచేస్తున్న యూట్యూబ్ ఛానళ్లను మాత్రమే గుర్తించాలని మీడియా అకాడమి నిర్ణయించింది. యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ, తదితరాలకు, నియమ నిబంధనలు,అనుసరించాల్సిన విధివిధానా లపై, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పాల్గొని పలు సూచనలు చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు,యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ / బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్సైట్లకి కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపునకు అనుసరించాల్సిన అంశాల పై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలు అయినందున వాటిని అమలుపర్చాల్సిన కర్తవ్యం యూట్యూబ్ చానెల్స్ పై ఉందని సమావేశం అభిప్రాయబడింది. అకాడమీ ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం పట్ల సమావేశంలో పాల్గొన్న వాళ్ళందరూ హర్షం వెలిబుచ్చారు. ఇంకా దీనిపై నిర్దిష్ట చర్యలు జరపడానికి మరిన్ని చర్చలు జరపాలని, రౌండ్ టేబుల్ లో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అంశం పై ఇంకా లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు. భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్ స్కయిబర్స్, వ్యూస్ ని ప్రధాన క్రైటేరియగా తీసుకోరాదని, ఎందుకంటే అంగట్లో సరుకుల్లాగా వాటి విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్ష్యపూరిత ధోరణులతో,

సమాజాన్ని తప్పు ద్రోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది.ఎలాంటి చట్టబద్ధత లేకుండా యూట్యూబ్ ప్లాట్ ఫామ్ లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకుగాను సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జిఎస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమెరలి ఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే. శ్రీనివాస్ , ముఖ్యమంత్రి సి పి ఆర్ ఓ, అయోధ్య రెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయణ, ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్ రెడ్డి, పద్మజా షా, ఎం. ఏ. మాజీద్, కరుణాకర్ దేశాయ్, జర్నలిస్ట్ నాయకులు విరహత్ అలీ, సోమయ్య, పలు యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధులు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులను నియమించాలని పాఠశాలకు

# తాళంవేసి నిరసన వ్యక్తం చేసిన ఆరగిద్ద ప్రజలు

**అక్షర విజేత గట్టు**

జోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల జిల్లా గట్టు మండలం ఆరగిద్ద గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందువలన గ్రామ ప్రజలు సోమవారం నాడు పాఠశాలకు తాళం వేసి నిరసన చేశారు.ఆరగిద్ద గ్రామ ప్రజలు చేస్తున్న నిరసనకు పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు హాలిం పాషా సంపూర్ణ మద్దతు తెలియజేశారు.గ్రామములో మూడువందల విద్యార్థులు ఉండగా వారికి ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయలు ఉండడం వల్ల ప్రతి రోజు విద్యార్థులకు పాఠాలు చెప్పే వారు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఆరగిద్ద ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు బదిలీలో నలుగురు వెళ్ళగా ఉపాధ్యాయులు ఇద్దరు మాత్రమే ఉన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ కాల్ లో ఎం ఈ ఓ తో మాట్లాడగా దసరా తర్వాత నలుగురు విద్యా వాలంటీర్లను ఇస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నాను విరమించారు.దసరా తర్వాత నలుగురు విద్యా వాలంటీర్లను ఇవ్వకుంటే ఎం ఈ ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు ఈ నిరసన కార్యక్రమములో వీరేష్,దేవేంద్ర, సుదర్శన్,సిద్దు,అంజి,వీరేష్,శ్రీహరి, రామ్,అయ్యప్ప, మహిబు,



రమేష్, తిమప్ప,షకీల్,రఫీ,విరుపాక్షి గ్రామ ప్రజలు విద్యార్థులు బారి ఎత్తున పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నం చెరువు పై హైడ్రా కన్ను
### స్థానిక అధికారులతో హైడ్రా ఆకస్మిక తనిఖీ





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిహెచ్ఎంసి పరిధిలో హైడ్రా ఏర్పడిన నాటి నుండి పరిశీలించడం జరిగింది. కానీ మొదటిసారిగా ఇబ్రహీంపట్నం చెరువు జిహెచ్ఎంసి వెలుపల పరిశీలించిన మొదటి ప్రాంతం అని చెప్పవచ్చు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో హైడ్రా ఆకస్మిక తనిఖీ చేపట్టింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరిగూడ, పోచారం, చర్ల పటేల్ గూడ గ్రామాలలో ఎస్టీఎల్, బఫర్ జోన్ లలో ఉన్న నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించింది. అక్రమ నిర్మాణాలను తాము కూల్చేయక ముందే యజమానులే సరైన నిర్ణయం తీసుకోవాలంటూ హెచ్చరికలు జారీ చేసింది. హైడ్రా బృందంతో పాటు ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, ఇరిగేషన్ అధికారులు డి ఇ ఉషారాణి, ఎ ఇ రాజ్యలక్ష్మి, వర్క్ ఇన్స్పెక్టర్ సాయి, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

### కల్తీకల్లు,అల్ప్రాజోలం సిహెచ్ ,గంజాయి లాంటి
### నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**అక్షర విజేత గద్వాల్ టౌన్**

– గోంగళ్ళ రంజిత్ కుమార్ నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ జోగులాంబ గద్వాలజిల్లాలో ఆయా గ్రామాలలో అక్రమంగా కల్తీకల్లు ను నిర్వహిస్తూ ప్రజల అనారోగ్యానికి కారకలవుతున్న వారిపై, మరియు అల్ప్రాజోలం సిహెచ్,గంజాయి లాంటి మత్తు పదార్థాలను యదేచ్ఛగా గ్రామాలలో విక్రయిస్తున్నవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని,ఈరోజు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ గణపతి రెడ్డి ని కలిసి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యదేచ్ఛగా గ్రామాలలో కల్తీకల్లు విక్రయించడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని, కల్తీ కల్లుకు బానిసలైన వారు పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని వెంటనే ఈ రకంగా అక్రమంగా కల్తీకల్లు నిర్వహిస్తున్న దుకాణాలపై దాడులు నిర్వహించి తనిఖీలు చేయాలని అలాగే అల్ప్రాజోళం,సిహెచ్ లను కల్లులో కలిపి విక్రయిస్తున్నారని వీరిపై కూడా చర్యలు తీసుకోవాలని అక్రమంగా లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న వాటిని వెంటనే ఆపేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అన్నారు అలాగే ఆయా గ్రామాలలో యదేచ్ఛగా గంజాయి కి బానిసలై అనేక అసాంఘిక కార్యక్రమాలకు యువత పాల్పడుతున్నారని వీటిపై దృష్టి పెట్టి తనిఖీలు విరివిగా చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీటి వాడకం విరివిగా ఇట్లాగే పెరిగితే యువత ఉన్మాదంతో అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే అవకాశం ఉన్నదని ఇప్పటికే జిల్లాలో వరుసగా లైంగిక వేధింపుల కేసులు నమోదవుతున్నాయని ఇలాగే వదిలేస్తే దీనికి బానిసలు అయినటువంటి యువత దుర్మార్గంగా ప్రవర్తించే అవకాశం ఉన్నదని కాబట్టి వీటిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని దీనిపై త్వరలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ని కలిసి వారి దృష్టి కి కూడాతీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నడిగడ్డ కుల పోరాట సమితి నాయకులు ప్రేమ్ రాజ్,రంగస్వామి, వెంకట్ రాములు,వెంకటేష్, రోషన్న, ఆశన్న,అమ్రేష్, ఎల్లేష్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### కల్తీకల్లు,అల్ప్రాజోలం సిహెచ్ ,మరియు గంజాయి లాంటి నిషేధిత
# మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### - గోంగళ్ళ రంజిత్ కుమార్
### -నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్

**అక్షర విజేత గద్వాల్ టౌన్**

**జోగులాంబ గద్వాల**


జిల్లాలో ఆయా గ్రామాలలో అక్రమంగా కల్తీకల్లు ను నిర్వహిస్తూ ప్రజల అనారోగ్యానికి కారకలవుతున్న వారిపై, మరియు అల్ప్రాజోలం సిహెచ్,గంజాయి లాంటి మత్తు పదార్థాలను యదేచ్ఛగా గ్రామాలలో విక్రయిస్తున్నవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని,ఈరోజు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ గణపతి రెడ్డి ని కలిసి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యదేచ్ఛగా గ్రామాలలో కల్తీకల్లు విక్రయించడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని, కల్తీ కల్లుకు బానిసలైన వారు పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని వెంటనే ఈ రకంగా అక్రమంగా కల్తీకల్లు నిర్వహిస్తున్న దుకాణాలపై దాడులు నిర్వహించి తనిఖీలు చేయాలని అలాగే అల్ప్రాజోళం,సిహెచ్ లను కల్లులో కలిపి విక్రయిస్తున్నారని వీరిపై కూడా చర్యలు తీసుకోవాలని అక్రమంగా లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న వాటిని వెంటనే ఆపేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అన్నారు అలాగే ఆయా గ్రామాలలో యదేచ్ఛగా గంజాయి కి బానిసలై అనేక అసాంఘిక కార్యక్రమాలకు యువత పాల్పడుతున్నారని వీటిపై దృష్టి పెట్టి తనిఖీలు విరివిగా చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీటి వాడకం విరివిగా ఇట్లాగే పెరిగితే యువత ఉన్మాదంతో అనేక అసాంఘిక కార్యక్రమాలకు





పాల్పడే అవకాశం ఉన్నదని ఇప్పటికే జిల్లాలో వరుసగా లైంగిక వేధింపుల కేసులు నమోదవుతున్నాయని ఇలాగే వదిలేస్తే దీనికి బానిసలు అయినటువంటి యువత దుర్మార్గంగా ప్రవర్తించే అవకాశం ఉన్నదని కాబట్టి వీటిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని దీనిపై త్వరలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ని కలిసి వారి దృష్టి కి కూడాతీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నడిగడ్డ కుల పోరాట సమితి నాయకులు ప్రేమ్ రాజ్,రంగస్వామి, వెంకట్ రాములు,వెంకటేష్, రోషన్న, ఆశన్న,అమ్రేష్, ఎల్లేష్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.


## పిడుగుపాటుకు పాడి గేదె మృతి

**అక్షర విజేత గజ్వేల్:**



పిడుగుపాటు కు పాడిగేదే మృతి చెందిన సంఘటన కుకునూర్ పల్లి మండలం లోని పీ టి వెంకటాపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పేర్క సత్యనారాయణ తండ్రి రామకృష్టయ్య రోజు లాగానే ఇట్టి వద్ద తన గేదను కట్టేశాడు,రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగుపడి పాడి గేదె మృతి చెందింది. గేదె మృతితో రూ. 1లక్ష 40 వేల రూపాయల నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. రైతు పెర్క సత్యనయరణ కుటుంబాన్ని రాష్ట ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ,మరియు గ్రామస్తులు కోరారు..

### పట్నం మహేందర్ రెడ్డికి
### శుభాకాంక్షలు తెలిపిన మర్రి నిరంజన్ రెడ్డి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

శాసనమండలి సభ్యులు మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డికి టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ సర్పంచ్ ధనుంజయ గౌడ్, నాయకులు కమలాకర్ రెడ్డి, కిరణ్ గౌడ్, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### పి ఆర్ టి యు అధ్యక్షులుగా సుభాష్ రెడ్డి
### ప్రధాన కార్యదర్శిగా నరేందర్ రెడ్డి



**అక్షరవిజేత, పాపన్నపేట**

హవేలీ ఘనపూర్ మండలశాఖ పి ఆర్ టి యు అధ్యక్షులు గా రెడ్డిగారి సుభాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నరేందర్ రెడ్డి, అసోసియేట్ అద్యక్షులు గా ఎన్ శ్రీనివాస్, కోశాధికారిగా వెంకగౌడ్, మహిళా కార్యదర్శి గా శృతి, మహిళా ఉపాధ్యక్షులుగా లావణ్య లుగా ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అమీరుద్దీన్, సహదేవ్ లు ప్రకటించారు. అనంతరం వారికి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎన్నికల కార్యక్రమం సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ మాట్లాడుతూ ప్రతి జీవో పిఆర్టియు సంఘం కృషే అని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలకు సంబంధించి వర్క్ అడ్జస్ట్మెంట్ పై విద్యాశాఖ అధికారులు విడుదల చేసిన జీవోను సవరించాలని, ఆ జీవో వల్ల ప్రాథమిక పాఠశాల మనుగడ కష్టమే అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగుల్ మీరా, మల్లారెడ్డి, వీరేందర్, వివిధ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ప్రాథమిక సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### అకౌంట్స్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్
### నూతన కార్యవర్గం ఎన్నిక

**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ ట్రెజరిస్, అకౌంట్స్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం నూతన కలెక్టరేట్ లోని ట్రెజరీ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశాన్ని అధ్యక్షులు రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రెజరి డిపార్ట్ మెంట్ సమస్యల గురించి చర్చించారు.



ఈ కార్యక్రమానికి తెలంగాగా ట్రెజరీ అకౌంట్స్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గందల పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరుశురాం, ఇతర కార్యవర్గ సభ్యులు సాయి రెడ్డి, శ్రీనివాస్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, టీటీఎన్ జీవోఏ అధ్యక్ష, కార్యదర్శులు మారుతి, కార్తీక్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్ట శ్రీవాస్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ట్రెజరరీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఉపాధ్యాయులను నియమించాలని, పాఠశాలకు తాళంవేసి నిరసన వ్యక్తం చేసిన అరగిద్ద ప్రజలు



**అక్షర విజేత గట్టు**
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం అరగిద్ద గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందువల గ్రామ ప్రజలు సోమవారం పాఠశాలకు తాళం వేసి నిరసన చేశారు.అరగిద్ద గ్రామ ప్రజలు చేస్తున్న నిరసనకు పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలింపాషా సంపూర్ణ మద్దతు తెలియజేశారు.గ్రామములో 306 విద్యార్థులు ఉండగా వారికి ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయలు ఉండడం వల్ల ప్రతి రోజు విద్యార్థులకు పాఠాలు చెప్పే వారు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.అరగిద్ద ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు బదిలీలో నలుగురు వెళ్ళగా ఉపాధ్యాయులు ఇద్దరు మాత్రమే ఉన్నారు. విద్యార్థులకు న్యాయమైన విద్య అందడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఫోనులోఎంఈఓతో మాట్లాడగా దసరా తర్వాత నలుగురు విద్యా వాలంటీర్లను ఇస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నాను విరమించారు.దసరా తర్వాత నలుగురు విద్యా వాలంటీర్లను ఇవ్వకుంటే ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమములో వీరేష్, దేవేంద్ర, సుదర్శన్, సిద్దు, అంజి, వీరేష్,శ్రీహరి, రామ్, అయ్యప్ప, మహిబు, రమేష్, తిమప్ప, షకీల్, రఫీ, విరుపాక్షి గ్రామ ప్రజలు బారి ఎత్తున పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు ఆశీర్వాదం తీసుకున్న ప్రవీణ్ కుమార్





**అక్షర విజేత గజ్వేల్ :**
జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తిగుల్ గ్రామ ప్రజల ముద్దుబిడ్డ ఉప్పల ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ను హైదరాబాదులోని వారి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్న ఉప్పల ప్రవీణ్ కుమార్ అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమం తరావును మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని సూచించారు. ప్రవీణ్ కుమార్ బాగున్నవా అంటూ ఎంతో ఆత్మీయంగా పాలకరించారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి క్షమిస్తున్న ప్రజలకు సేవలు అందించాలని కోరారు.రాష్ట్రం లోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు

# ఎవరికోసం మిత్రమా ప్రజల కోసమా లేక నాయకుల కోసమా

**అక్షర విజేత గద్వాల్ టౌన్**
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎం సి నందు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలారా ఆలోచించండ గద్వాల నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీలో ఉన్నా ఈ రెండు వర్గాలు ఏ సిద్ధాం తం మీద నడుస్తున్నాయి నియోజకవర్గం అభివృద్ధి కోసమా లేక నాయకుల స్వలాభం కోసమా ఎందు కోసం గద్వాల కాంగ్రెస్ పార్టీ లో రెండు వర్గాలు ఏర్పడ్డా యి అని చర్చిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నప్పు డు బి ఆర్ ఎస్ పార్టీ నుండి వచ్చి న వర్గం సరిత తిరుపత య్య 90%కాంగ్రెస్ పార్టీని బలపరిచినారు ఇది నియోజకవర్గ ప్రజలకు కూడా తెలుసు ఇదే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత బి ఆర్ ఎస్ పార్టీ నుండి వచ్చిన ఎమ్మెల్యే వర్గం కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది ఒకవేళ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియో జకవర్గం అభివృద్ధి కోసం 100కోట్లు నిధులు ఏమైనా ఇచ్చిందా లేదు పోనీ కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి రావ డానికి రాష్ట్రంలో మైనార్టీలో ఉందా లేదు కాదా ఎందుకోసం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే లను ఎందుకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వాని స్తున్నారో ప్రజలకు అర్థం కావడం లేదు గద్వాల నియోజక వర్గంలో ఈరెండు వర్గాల వాళ్ళ వ్యవహరిస్తు న్న తీరువల్ల నష్టపోయేది కాంగ్రెస్ పార్టీ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అన్న విషయం నాయకులు గుర్తించాలి కాబట్టి పార్టీ కోసమైనా పార్టీ పెద్దలు మరియు రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు మరియు నాగర్ కర్నూల్ పార్లమెంట్ మెంబర్ మల్లురవి ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆలోచించి ఈ రెండు వర్గాలను రాజీ చేస్తే బాగుంటుంది అని నియోజకవర్గ



ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుకుంటున్నారు ఇప్పుడు దినిగురించి ఆలోచిద్దాం రాజకీయ నాయకులు వారు ఆర్థికంగా ఎదిగేందు కు అలాగే రాజకీయ నాయ కుల స్వలాభం కోసం దాని కి తోడుగా కుటుంబ పాలన కొనసాగించేందుకు నిత్యం మన గద్వాలలో జరిగే తంతే కాంగ్రెస్ పార్టీలో ఉన్న రెండు వర్గాలను రాజీ చేసి వర్గబేదాలు లేకుండ చూసే నాయకులే లేరా మన కాంగ్రె స్ పార్టీలో నిజానికి మన ఓటు ద్వారా గెలిచిన నాయకులకే మనపైన ఇంత అహంకా రం ఉంటే బహుజనుల మైన మనం ఓటు వేసి అగ్ర వర్ణాలను గెలిపించే వ్యక్తులం అలాగే బహజన శక్తులం ఇంక మనకెంత అహంకారం ఉండాలి మీరే చెప్పండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నకూడా గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న రెండు వర్గాలను చూసి నాయకుల కు మరియు కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలకు రాజకీయాలను చూస్తుంటే విసుగు పుడుతుంది ఇదేమి రాజకీయంరా బాబు అని ప్రతిఒక్కరు అసహ్యాంచు కుంటున్నారు ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ లో మొదటి నుండి పని చేసి న వ్యక్తులకు నాయకులకు ప్రాధాన్యత తగ్గుతుంది కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని చివరి సమయంలో ఇత పార్టీల వారు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే వారికే సర్వా ధికారాలు కాంగ్రెస్ పార్టీ ఇస్తుంది అని వేరే వర్గానికి చెందిన కార్యకర్తలు ప్రచా రాలు చేస్తున్నారు ఇది మంచి పద్ధతి కాదు

# ప్రజావాణికి 97 ఫిర్యాదులు













**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 97 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అదనపు ఎస్పీ బస్వారెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జన్నారంలో ప్రభుత్వ చెరువు భూములలో

# అక్రమా కట్టడాలను గుర్తించి కూల్చివేయాలి

**-మండల గ్రామాలలో ప్రభుత్వ చెరువు భూములను స్వాధీనం చేసుకోవాలి**

**-చెరువుల ప్రభుత్వ భూముల జన్నారం పరిరక్షణ కమిటీ డిమాండ్**

హైదరాబాద్ అక్షర విజేత,

జన్నారం మండలంలో ఉన్న ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా చేసుకుని అక్రమ కట్టడాలను యదేచ్ఛగా నిర్మించుకున్న వాటిని వెంటనే గుర్తించి కూల్చివేయాలని జన్నారం మండల పరిరక్షణ కమిటీ డిమాండ్ చేశారు. సోమవారం జన్నారం మండల ప్రజావాణి సమావేశంలో మండల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శశికళ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్నారం మండల చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ చైర్మెన్ కమ్మల విజయ్ ధర్మ డిమాండ్ చేశారు. జన్నారం మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ భూములను, చెరువుల శిఖాం, బఫర్ ఏరియా లను గత కొన్ని సంవత్సరాలుగా కబ్జా చేసి భవనాలు నిర్మించుకోవడం, పంట సాగుకు చెరువుల భూములను అక్రమించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా మండలంలోని గ్రామాలలో ఉన్న చెరువు ప్రభుత్వ భూములను చెరువుల వాటి వివరాలు, వైశాల్యం,తో వివరణ ఇస్తూ మండల పరిరక్షణ కమిటీ కి సహకరించాలని ఆ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భూమాచారి, జన్నారం మండల కమిటీ నాయకులు ఎంబడి సత్యం, ప్రభంజనం, దాసరి తిరుపతి, శనిగరపు మహేష్, కోడి సృజన్, ఎండి ఇజాజ్, సాయి, జిన్నారం మండలం ప్రభుత్వ




చెరువు భూముల పరిరక్షణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీనెయ్యిపై పెరుగుతున్న ఆందోళన

**- సిబిఐ విచారణకు సర్వత్రా డిమాండ్**

**- ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలి**

**- అప్పడే భక్తుల్లో నమ్మిక ఏర్పడగలదు**

హైదరాబాద్ అక్షర విజేత,

తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంతో ఇప్పుడు సీబీఐతో విచారణ జరిపించాలన్న డిమాండ్ పెరుగుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం కూడా సీబీఐ విచారణకు వెంటనే అనుమతిచ్చి చిత్తశుద్ధిని చాటుకోవాలి. మాజీ సిఎం జగన్, ఆయన పరివారం ఈ వ్యవహారాన్ని రాజకీయ కోణంగా చూస్తూ చంద్రబాబుపై బురదజల్లడం ద్వారా, తమ తప్పులను కప్పి పుచ్చుకోవాలని చూస్తున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. జగన్ ప్రధానికి రాసిన లేఖ ద్వారా ఆయన కుయత్నాలు అర్థం చేసుకోవచ్చు. ఆయన సొంత చెల్లెలు, పిసిసి చీఫ్ షర్మిల కూడా భక్తుల మనోభావాలు దెబ్బతిన్నందున సిబిఐ విచారణ జరపాలని కోరుకుంటున్నారు. ఈ మేరకు గవర్నర్‌ను కలిసి వినతిపత్రం కూడా సమర్పించారు. గత ఐదేళ్లలో తిరుమలలో పరిస్థితి వికటించింద నడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. స్వామివారి సేవను విస్మరించి అప్పటి ముఖ్యమంత్రి సేవలో కింది నుంచి పై వరకూ తరించిపోయారు. తిరుమలకు ఉన్న విశిష్టతను మంటగలిపారు. టీటీడీలో పనిచేస్తున్న సిబ్బందిలో భయం, భక్తి సన్నగిల్లింది. అవినీతి స్వైర విహారం చేసింది. దేవుడి సన్నిధిలో అవినీతికి పాల్పడటం మహాపాతకం అన్న పాపభీతి కూడా లేకుండా పోయింది. తిరుమల కొండను సర్వ పాపాలకూ వేదికగా మార్చేశారు. దేవదేవుడిని భక్తి, నమ్మకంతో కాకుండా స్వార్థం కోసం వాడుకున్నారు. ఇంత కాలానికి పాపం పండింది. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టుగా కల్తీ నెయ్యితో అసలు విషయం బయటపడింది. ఆవు నెయ్యి కల్తీ జరిగిన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడిస్తే..దానివల్ల జరిగిన నష్టాన్ని గుర్తించి, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాల్సిన జగన్,ఆయన భజయ బృందం ఎదురుదాడి విమర్శలు చేయడం వారి కుహనా రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. రోజాలాంటి వారు కూడా విమర్శలు చేస్తున్నారే తప్ప, దేవదేవుడికి అపచారం జరిగితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం లేదు. వ్యవహారం బయటపడగానే దేశ విదేశాలకు చెందిన భక్తులు మండిపడ్డారు. ఆవు నెయ్యిలో పంది కొవ్వు నుంచి తీసిన నూనె కలిపారని నిర్ధారణ కావడంతో కేంద్ర ప్రభుత్వం కూడా ఉలిక్కిపడింది. ఇంతకాలంగా తాము జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యితో తయారుచేయించిన లడ్డూలను తిన్నామా! అని భక్తులు తీవ్ర మానసిక ఆవేదన చెందారు. ఈ మహాపాతకానికి పాల్పడిన వారిని కఠినాతికఠినంగా శిక్షించాల్సిందే అన్న డిమాండ్ ప్రపంచవ్యాప్తంగా వస్తోంది. అందువల్ల సిబిఐ విచారణ జరగాల్సిందే. మార్కెట్ ధరలో సగం ధరకే నెయ్యి సరఫరా చేయడానికి ముందుకు వచ్చిన సంస్థలను ఆహ్వానించి.. వారికే టెండర్లను కట్టబెట్టిన వారందరినీ శిక్షించాలి. తిరుమల లడ్డూ విశిష్టతను, పవిత్రతను కాపాడలేక పోయిన ప్రతి ఒక్కరినీ ఇందులో దోషులుగా చేర్చాలి. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారు? వారికి కలిగిన ప్రయోజనం ఏమిటో కూడా నిగ్గు తేల్చాలి. కల్తీ నెయ్యి సరఫరా చేసిన కంపెనీని బ్లాక్ లిస్ట్ చేస్తున్నామని ప్రస్తుత ఈవో శ్యామలరావు చెప్పారు. బ్లాక్ లిస్ట్ చేయడం కాదు.. భక్తుల మనోభావాలతో ఆడుకున్న ఆ కంపెనీ యజమానిని కఠినంగా శిక్షించాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వివరణ, చేస్తున్న వాదన అంతా వ్యవహారాన్ని పక్కదారి పట్టించేదిగా ఉంది. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీస్తుండటంతో కల్తీ నెయ్యి వ్యవహారాన్ని తెరమీదకు తెచ్చారని ఆయన వాదించడం ద్వారా హిందువుల మనోభావాలను మరింత దెబ్బతీస్తున్నారు. శ్రీవారికి భక్తులు ఎప్పటి నుంచో సమర్పించిన కానుకల్లోని విలువైన వాటిని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు తస్కరించుకుపోయారని, వాటిని కరకట్టపై ఉన్న ఆయన నివాసంలో దాచిపెట్టారని ఎంపీ విజయసాయిరెడ్డి అప్పట్లో తీవ్ర ఆరోపణలు చేసారు. మాజీ ప్రధానార్చకులు రమణదీక్షితులు వంటి వారు వంత పాడారు. ఇప్పుడు తత్వం బోధపడిన అదే రమణదీక్షితులు గత ఐదేళ్లుగా కొండపై జరిగిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని అంటున్నారు. రమణదీక్షితులు కూడా రాజకీయాల్లో తలదూర్చడం దారుణం కాక మరోటి కాదు. తిరుమల శ్రీవారు తనవద్ద జరుగుతున్న అపచారాలను ఇంతకాలం భరించారు. ఏదో ఒక రూపంలో బయటకు తీసుకుని వచ్చారు. అందువల్ల ప్రభుత్వం కూడా సిబిఐతో విచారణ చేయించి భక్తులకు నమ్మిక కలిగించాలి.

## బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్న ప్రజా జ్యోతి విలేఖరి అరెస్టు

**- కనుకుంట్ల వెంకట్రాజ్ చెన్నూర్ లో**

**అదిరిలోకి తీసుకున్న పోలీసులు**

హైదరాబాద్ అక్షర విజేత,

మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ కి చెందిన కనుకుంట్ల వెంకట్రాజ్ అను అతను ప్రజా జ్యోతి విలేఖరిగా పనిచేస్తున్నారు. విలేఖరి ముసుగులో అమాయక ప్రజలను బెదిరింపులు గురి చేసి డబ్బులు వసూలు చేశారు. ఈనెల 16న చెన్నూర్ ఎన్ జీ ఓ ఎస్ కాలనీకి చెందిన గంగిరెడ్డి రాజేశ%శీ%, రూరల్ గోదావరిఖని అను అతనికి చెందిన ఇంటిని సుందర్ అను అతనికి 2 సం:లు కిందట ఇల్లు కిరాయికి ఇవ్వగా అతను అద్దె సరిగా చెల్లించక పోయే సరికి ఈనెల 17న అడగగ, ఇట్టి విషయం తెలిసిన వెంకట్రాజ్ రాజేశం కు ఫోన్ చేసి నేను ప్రజా జ్యోతి న్యూస్ పేపర్ విలేఖరి అని సుందర్ అను అతనితో నువ్వు గొడవ పడ్డావు కాబట్టి నీపై ఎస్సీ ఎస్టీ అట్రసిటి కేస్ పెడతామని, అలాగే ప్రజా జ్యోతి న్యూస్ పేపర్ లో నీపై వార్తలు రాసి నీ పరువు తీస్తానని చెప్పి బెదిరించినాడు. అదే విదంగా రాజేశం అస్నాద్ ఎక్స్ రోడ్ వద్ద ఉండగా వెంకట్రాజ్ అతని వద్దకు వెళ్ళి యాభై వేల డిమాండ్ చేయగా అతను అప్పటికప్పుడు ఫోన్ పే ద్వారా రాజేశ%శీ% సెల్ ఫోన్ నుండి వెంకట్రాజ్ సెల్ ఫోన్ కు ఐదు వేలు పంపిచినాడు, కానీ వెంకట్రాజ్ అతడిని ఇంకా డబ్బులు కావాలని నిత్యం వేదించడంతో ఈనెల 22న గంగిరెడ్డి రాజేశ%శీ% ఫిర్యాదు మేరకు వెంకట్రాజ్ పై క్రైమ్ నెంబర్174/2024, యు బై ఎస్. 384 %ఖ్రాజ% ఐపిసి కింద కేస్ నమోదు చేయ నైనది. వెంకట్రాజ్ గతంలో ఇదే విదంగా ప్రజా జ్యోతి న్యూస్ పేపర్ విలేఖరి అని చెప్పి బొమ్మ శ్రీనివాస్ రెడ్డి అను అతడు తన భూమిలో మొర%శీ% తవ్వుతూండగా అతడిని అక్రమంగా మొరం తవ్వుతున్నవని బెదిరింపులకు పాల్పడి విడ్డతల వారీగా 25,500 నగదు వసూలు చేసినాడు. దాంతో అతనిపై. క్రైమ్ నెంబర్153/2024, యు వై ఎస్. 384 ఐపిసి కింద కేస్ నమోదు చేయడం జరిగింది. అలాగే నాయిని తిరుపతి పండ్ల వ్యాపారస్తుడు వద్ద యాభై వేల డిమాండ్ చేసి అక్రమ కట్టడం నిర్మిస్తున్నవని బెదిరింపులకు పాల్పడి 31,000 నగదు వసూలు చేసినాడు, దాంతో అతనిపై




Cr.No క్రైమ్ నెంబర్.155/2024, యు బై ఎస్. 384 ఆర్ బి డబ్ల్యు 34 ఐపిసి కింద కేస్ నమోదు చేయడం జరిగింది. అలాగే గుర్రం సుధాకర్ అను వ్యక్తి చికెన్ సెంటర్ నిర్మాణం చేపడుతుండగా అక్రమ నిర్మాణం చేపడుతున్నవాని బెదిరింపులకు పాల్పడి ఐదు వేల వసూలు చేసినాడు. దాంతో అతనిపై క్రైమ్ నెంబర్.156/2024, యు బై ఎస్. 384 ఐపిసి కింద కేస్ నమోదు చేయడం జరిగింది. దాంతో ఇట్టి నేరస్థున్ని సోమవారం అరెస్టు చేసి అతని వద్ద నేరాలకు ఉపయోగించిన సెల్ ఫోన్ ను సీజ్ చేసి చెన్నూర్ సబ్ ఇన్స్పెక్టర్ పూర్తి విభజన అనంతరం రిమండ్ కు పంపనైనది.

# దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు

**- కేజీవ్రాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్న సిఎం**

**సిఎం సీటు పక్కన సీటు వేసుకుని బాధ్యతలు**

హైదరాబాద్ అక్షర విజేత,

దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు చేపట్టారు. దీనికి సంబంధించిన దృశ్యాలను ఆప్(ంంఖ) ఎక్స్(ట్విటర్) ఖాతాలో షేర్ చేసింది. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రామాయణంలోని ఓ సందర్భాన్ని ప్రస్తావించారు

. నాకు ప్రస్తుతం భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది. రాముడు వనవాసానికి వెళ్లినప్పుడు.. భరతుడు పాలించాల్సి వచ్చింది. సింహాసనంపై రాముడి పాదుకలు ఉంచి రాజ్యాన్ని ఏలాడు. ఈ కుర్చీ అరవింద్ కేజీవ్రాల్‌ది. నాలుగు నెలల తర్వాత జరిగే ఎన్నికల్లో దిల్లీలో మళ్లీ ఆయన అధికారాన్ని చేపడతారని విశ్వసిస్తున్నాను. ఆయన తిరిగివచ్చేవరకు ఈ కుర్చీ ఇక్కడే ఉంటుందని ఆతిశీ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అంగీకరించ డంతో..రెండు రోజుల క్రితం ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్‌రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు. దీనికిముందు ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ..దిల్లీ ప్రజలు ఎన్నికల్లో తీర్పు ఇచ్చేవరకు తాను ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోనని కేజీవ్రాల్ అన్నారు. అయితే గత ఎన్నిల్లో ప్రజల తీర్పు మేరకు ఈ ఐదు సంవత్సరాల పాటు ఆ కుర్చీ ఆయనకే చెందుతుంది. వచ్చే ఎన్నికలు జరిగేవరకు మాలో ఒకరు కుర్చీలో కూర్చుంటారు. రాముడు లేనప్పుడు(రామాయణంలో) భరతుడు అయోధ్యను ఎలా పాలించాడో, మాలో ఒకరు దిల్లీకి సీఎంగా ఉంటారని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## జైనూర్ ఘటనపై పూర్తి అంశాలను సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బోజ్జు

**- తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి**



హైదరాబాద్ అక్షర విజేత,

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంతహసీల్దార్ కార్యాలయము నందున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనైనది ప్రజావాణి లో మండలం లో గల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు సోమవారం రోజు ఎంపీడీఓ కు సంబందించిన దరఖాస్తు (1 ) వచ్చినది. ఈ సందర్భంగా ఎంపీడీవో చెన్నారెడ్డి మాట్లాడుతూ ఎంపీడీవో కు సంబంధించిన దరఖాస్తు ఏ గ్రామం నుంచి వచ్చిందో ఆ గ్రామానికి సంబంధిత అధికారులను పంపి సమస్యకు సంబంధించిన వివరాలను తెలుసుకొని సమస్య తీర్చే విధంగా కృషి చేస్తామని ఎంపీడీవో చిన్నారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నారాయణ ఎంపీడీవో చిన్నారెడ్డి వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, ఏపిఎం లక్ష్మీనరసమ్మ ఆర్ఐ నర్సింగ్ యాదవ్ మాధవి విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కోతులను పట్టించి అడవిలో వదిలేస్తున్నారు

**- కోతులతో చేగుంట గ్రామ ప్రజల ఇబ్బందిని తీర్చిన ఎండి రఫీ**



హైదరాబాద్ అక్షర విజేత,



మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం లో చిన్నపిల్లలు మొదలుకొని పెద్ద వాళ్ల వరకు ఇబ్బంది గురిచేస్తున్న కోతులను చేగుంట మండల కేంద్రానికి చెందిన రైల్వే ఎస్టేట్ వ్యాపారి పట్టించారు గత కొన్ని సంవత్సరాలుగా కోతుల బెడదతో చేగుంట గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు పిల్లలు పెద్దలు రోడ్డుకు వచ్చి తిరగలేని స్థితిలో కోతుల బెడద ఉందన్న ఉద్దేశంతో చేగుంట గ్రామ ప్రజలకు ఏదో ఒక సహాయం చేయాలన్న ఉద్దేశంతో గ్లోబల్ రియల్ ఎస్టేట్ వ్యాపారి మహమ్మద్ రఫీ కోతులు పట్టే వారిని తీసుకువచ్చి సుమారు రెండు రోజులుగా 500 కు పైచిలుకు కోతులను పట్టి అడవి ప్రాంతంలో వదిలిపెట్టడం ద్వారా వన్యప్రాణులకు కాపాడే రీతిలో వాటిని అడవి ప్రాంతంలో వదిలేస్తున్నారు. మానవులు అడవిలో సంచరించడం వల్ల అడవిలో ఉండే జీవరాశులు గ్రామాల్లోకి జనాలు సంచరించే ప్రదేశాలకు వచ్చి వాటి వల్ల ప్రజలకు ఇబ్బంది కలగడం వల్ల ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు అటవీ శాఖ అధికారులు చేయలేని పని ఒక సామాన్య రియల్ ఎస్టేట్ వ్యాపారి రఫీ చేయడం ఎంతో సంతోషమని చేగుంట గ్రామ ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు

# లడ్డూల నుంచి అన్నప్రసాదాల వరకు దోపిడీ

**- తప్ప చేయకుంటే విజిలెన్స్ విచారణకు సహకరించాలి**

**- వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**

హైదరాబాద్ అక్షర విజేత,

వైకాపా హయాంలో తితిదేలో దొంగల ముఠాను పెట్టి లడ్డూల నుంచి అన్నప్రసాదాల వరకు దోపిడీ చేశారని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. తప్పు చేయకపోతే సుబ్బారెడ్డి విజిలెన్స్ విచారణకు సహకరించొచ్చు కదా అని అన్నారు. నిజాయతీగా ఉంటే.. నిబంధనలు మార్చి మరీ ధర్మారెడ్డిని ఈవోగా ఎందుకు తీసుకొచ్చారని అన్నారు. అధికారంలోకి రాగానే నిబంధనలు మార్చి ప్రైవేట్ డెయిరీకి నెయ్యి కాంట్రాక్టు ఎందుకిచ్చారో చెప్పాలన్నారు. నెయ్యి పేరిటే రూ.450 కోట్లు దోచుకుంటే... శ్రీవారి సంపదల్ని ఏం చేశారో కూడా విచారించాలి. ఈ క్రిమినల్స్ నేతృత్వంలో ఐదేళ్లు ఆలయాల్లో ఏం జరిగిందో ఊహించడానికే భయమేస్తోంది? ప్రభుత్వం వేసిన సిట్ ద్వారా జగన్ పాపాల పుట్ట పగలగడం ఖాయం. అధికారం నుంచి దించడం కాదు, రాష్ట్రం నుంచే తరిమికొట్టే రోజు త్వరలోనే రానుందని జీవీ ఆంజనేయులు తెలిపారు. బాబాయ్ వైవీ సుబ్బారెడ్డిని అడగాల్సిన విషయాలపై ప్రధానికి లేఖ రాస్తే ఉపయోగమేంటని వైకాపా అధ్యక్షుడు జగన్‌ను వినుకొండ ఆంజనేయులు ప్రశ్నించారు. సుబ్బారెడ్డికి స్వామి పట్ల ఎంత భక్తి ఉందో సేవల ధరల పెంపుతో దేశం మొత్తం చూసిందని ఎద్దేవా చేశారు. భూమన కరుణాకర్ రెడ్డి ఎంతటి స్వామి భక్తుడో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.

## కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ

# కమిటీ సభ్యురాలిగా పురందేశ్వరి

హైదరాబాద్ అక్షర విజేత,

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఈమేరకు లోక్‌సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చారు. 2026 చివరి వరకు ఈ నియామకం వర్తిస్తుంది. సిపిఎ ఇండియా రీజియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుగానే కాకుండా మహిళా పార్లమెంటేరియన్ల, స్టీరింగ్ కమిటీకి చైర్‌పర్సన్‌గా కూడా ఆమె వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రతి ఇంటా బిజెపి పార్టీ సభ్యత్వం చేయించాలి. బిజెవైఎం.

**అక్షర విజేత, చండూరు :**

ప్రతి ఇంటా బిజెపి పార్టీ సభ్యత్వం నమోదు చేయించాలని బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం చండూరు మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా చేరే విదంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని యువత ఆదర్శంగా తీసుకొని ఈ దేశం కోస పని చేయాలన్నారు. రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో భారీ ఎత్తున బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు ప్రతి ఇంట బిజెపి సభ్యత్వం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. రానున్న ఏడాది కాలం పార్టీకి అత్యంత కీలకమైన సమయం అని ప్రతి కార్యకర్త వ్యక్తిగత పనులతో పాటు పార్టీ కోసం కొంత సమయాన్ని కేటాయించి పార్టీ బలోపేతం కోసం పని చేయాలన్నారు. తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, ప్రసాదంలో కల్తీ నెయ్యి ఇస్తూ నెయ్యిలో కుళ్లిన ఎముకల నూనెను, జంతువుల కొవ్వును కలిపి సరఫరా చేసారని, అదేవిధంగా హిందూ దేవాలయాలకు దేశం మొత్తంలో ప్రత్యేక



ట్రస్ట్ ఏర్పాటు చేయాలనీ, ఆ ట్రస్ట్ లో కేవలం హిందువులకు మాత్రమే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాల్లో పని చేస్తున్న అన్య మతస్థుల ను వెంటనే తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా మాజీ అధ్యక్షులు శ్రీ ఆస్కాని శ్రీను, పెసర్ల హరీష్ మరియు యువ మోర్చా నాయకులు శంకర, పెసర్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు

## కలిసిన కర్ణాటక మంత్రి , ఎమ్మెల్యే త్వరలోనే నీటిపారుదల శాఖ మంత్రి గద్వాల కు ప్రాజెక్టుల పరిశీలనకు సందర్శిస్తారు





**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**

హైదరాబాద్ నుండి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కర్ణాటక రాష్ట్ర మంత్రి బోస్ రాజ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్ పాటు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.నీటిపారుదల శాఖ మంత్రి తో కర్ణాటక మంత్రి గద్వాల ఎమ్మెల్యే గారు అంతరాష్ట్ర ప్రాజెక్టుపై చర్చించడం జరిగినది. గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టును అంతరాష్ట్ర ప్రాజెక్టుగా మార్చే విధంగా దూరదృష్టితో ఆలోచించి భవిష్యత్తులో సాగునీరు తాగునీరుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని కర్ణాటక తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు రైతులకు భవిష్యత్తులో నీటి సమస్య లేకుండా ఉండే విధంగా ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది తెలిపారు. గద్వాల ప్రాంతంలో ప్రజలకు వేసవి కాలంలో కూడా రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. భవిష్యత్తులో నీటి సమస్య లేకుండా చూసే విధంగా ముందు చూపుతో ఆలోచించి తెలంగాణ కర్ణాటక రాష్ట్రం ప్రజల మేలు కోసం రాష్ట్ర మంత్రివర్యులు నీటిపారుదల అధికారులతో కలిసి చర్చించడం జరిగింది. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి



తీసుకొని వెళ్లి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కూడా కర్ణాటక మంత్రివర్యులు, గద్వాల ఎమ్మెల్యే మర్యాదపూర్వ కలిసి ప్రాజెక్టు సంబంధించిన విషయాలను చర్చించి త్వరగా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి త్వరలోనే గద్వాలలో ప్రాజెక్టు నిర్మాణం పనులను సందర్శించడానికి వస్తామని తెలిపారు.

# తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామం విలీనం

**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం తుక్కుగూడ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసార%శీ% తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామం విలీనం చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్టషన్ నెంబర్ 720450 /2024 ఎఫ్ వన్ . 09 .09. 2024 ప్రకారం హర్షగూడ గ్రామపంచాయతీని తుక్కుగూడ పురపాలక సంఘంలో విలీనం చేయడం జరిగింది ఎట్టి గ్రామపంచాయతీని తుక్కుగూడ పురపాలక సంఘంలో విలీనం చేసిన హర్షగూడ గ్రామపంచాయతీ యొక్క రికార్డులను ఈనెల 23 సోమవారం రోజున జెయింట్ డైరెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకోవడం జరిగింది తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధుమోహన్ మాట్లాడుతూ హర్షగూడ గ్రామంలో ప్రతి ఒక్కరు సమస్యలు ఏమి ఉన్నా నాదృష్టికి తీసుకువచ్చి సమయపాలనలో పనులు చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కా%శీ%టేకార్ మధుమోహన్ . వైస్ చైర్ పర్సన్ భవాని వెంకటరెడ్డి . ఎంపీడీవో శైలజ రెడ్డి . మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్ . మేనేజర్ పర్వతాలు . సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్. ఆర్ఐ మల్లేష్ . కౌన్సిలర్ సభ్యులు కొప్పుల పద్మ శివయ్య . జాపాల భవాని సుధాకర్ . హర్షగూడ పంచాయతీ కార్యదర్శి మనిషా రెడ్డి. మాజీ సర్పంచ్ పాండు నాయక్ . ఉప సర్పంచ్ . వాటి సభ్యులు గ్రామ యువకులు పాల్గొన్నారు



# గ్రామ పంచాయితీ ఉద్యోగుల సమస్యలను వెంటేనే పరిష్కరించాలి మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేత

**అక్షర విజేత: చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్స్ సిబ్బంది యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి గణేష్ మర్యాద పూర్వకంగా కలిశారు చిగురుమామిడి మండల గ్రామ పంచాయతీ ఈ సందర్భంగా మండలం లోని కారోబార్లు, సిబ్బంది గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యల పైన మంత్రికి వినతి పత్రం అందజేశారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి గణేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో చాలా కాలం నుండి పనిచేస్తున్నటువంటి కారోబార్లు బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి హోదా కల్పించాలని ఇప్పటికే కారోబార్లకు సంబంధించిన ఫైలు సెక్రెటరీయేట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో పెండింగ్ లో ఉందని అట్టి ఫైలును మీ ద్వారా ఆమోదింప చేయాలని మంత్రిని కోరారు గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి అర్థం పర్థం లేని జీవో నెంబర్ 51 తీసుకురావడం వల్ల ఉద్యోగులందరికీ అన్యాయం జరిగిందనీ అలాగే గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ కాంగ్రెస్ మేనిఫెస్టో లో పెట్టిన ప్రకారం 51 జీవో ను రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ జీవో నెంబర్ 60 ప్రకారం 19500 వేతనం ప్రభుత్వమే ప్రత్యేక గ్రాంట్ కేటాయించి ప్రతి నెల ఒకటో తారీకు ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఇస్తున్నట్లుగా గ్రామపంచాయతీ సిబ్బందికి కూడా ఇవ్వాలని మంత్రిని కోరారు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఇట్టి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మారెళ్ళ రాజేష్, కారోబార్లు పిరాల రాజు, తిరుపతి, శంకర్, అనురాధ, సత్యనారాయణ, అనిల్, వేల్పుల రాములు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జీజీహెచ్ లో నిధుల దుర్వినియోగంపై అధికారులు స్పందించాలి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) లో నిధుల దుర్వినియోగంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించి, కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) లో కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం అవుతున్నట్టు, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనలు తరచూ జరుగుతున్నట్టు పత్రికల్లో కథనాలు వచ్చాయన్నారు. జీజీహెచ్ ఆరోగ్యశ్రీ విభాగంలో ఉద్యోగుల నిర్లక్ష్యంతో సుమారు 10 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లిందన్నారు. ఆరోగ్యశ్రీ నిధులు జీజీహెచ్ కు రాకపోవడంతో ఎన్నో రకాల వైద్య సేవలు, పరికరాలు రోగులకు అందకుండా పోయాయన్నారు. బాధ్యులైన సిబ్బందిపై జీజీహెచ్ అధికారులు తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. సరిపడా మందులు లేక, రోగులు ప్రైవేటు మెడికల్ షాపుల్లో మందులు కొనాల్సి వస్తుందన్నారు. రోగులకు, వారి అటెండర్ కు నాసిరకం భోజనం పెడుతున్నారన్నారు. లక్షలాది రూపాయల నిధులు లెక్కల్లో చూపిస్తున్నా, అవి రోగులకు అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. చికిత్స కోసం వస్తున్న పేషంట్లను అక్కడి సిబ్బంది కార్పొరేటు ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరుగుతున్న నిధుల దుర్వినియోగంపై జిల్లా



అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలన్నారు. రోగులకు అన్ని రకాల చికిత్సలు అందించాలని, సరిపడా మందులు, నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు. కలెక్టర్ ను కలసిన వారిలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గణేష్, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బి.మురళి, టి.విఠల్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, పీఓడబ్ల్యూ నాయకులు అమూల్య, లలిత పి.డి.ఎస్.యు నాయకులు మహిపాల్, నసీర్, మణెమ్మ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టారాజ్యాంగ నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపుని రద్దు చేయాలని ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శ్రీనగర్ కాలనీలో శ్రీ చైతన్య పాఠశాలకి ఎలాంటి అనుమతులు లేనప్పటికీ ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టారాజ్యాంగ నడిపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అలాగే ప్రిన్సిపాల్ అదే పాఠశాలలోనే పడుకుంటున్నాడని, వెంటనే శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యంపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని, ఈ విషయంపై డీఈఓ కి పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలపై



విచారణ జరిపి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఏబీవీపి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు దుర్గా దాస్, సన్నీ గౌడ్, మహేష్, శశాంక్, గణేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

# మంత్రి పొన్నం ప్రభాకర్

**అక్షర విజేత:చిగురుమామిడి:**

హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రం వెళ్తుండగా మార్గమధ్యంలో ఆటోలో వెళ్తున్న మహిళలతో ముచ్చటించారు.త్వరలోనే రేషన్ కార్డులు,ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం చిగురుమామిడి మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం రుణమాఫీ అమలు చేసిందని ఎవరికైనా రాకపోతే ఏఈవో లకి కలిసి సమాచారం ఇవ్వాలన్నారు. నియోజకవర్గాన్ని ఇచ్చిన మాట ప్రకారం ప్రగతి పథంలో తీసుకెళ్తామని పేర్కొన్నారు.రోడ్ల నిర్మాణం,మరమత్తులు , బ్రిడ్జీల నిర్మాణానికి 60 కోట్లు మంజూరు అయ్యాయని ఇంకా ఎక్కడైనా ఉంటే రెండవ విడతలో మంజూరు చేస్తామన్నారు.ఎక్కడా రోడ్లు లేని గ్రామం ఉండకూడదని తన లక్ష్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గికురు రవీందర్,డిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి. దాసరి ప్రవీణ్,నాయకులు పూదరి వేణు,తదితర నాయకులు పాల్గొన్నారు



## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

### -ధర్మపురి శ్రీనివాస్ సేవలు మరువలేనివి ం








**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు వెళ్లాలని డి.శ్రీనివాస్ సోదరుడు సురేందర్ తెలిపారు. సోమవారం దివంగత నేత, మాజీ మంత్రి డి.శ్రీనివాస్ స్మారక క్రీడా పోటీలను స్పోర్ట్స్ ప్రమోషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో క్రీడలను ధర్మపురి సురేందర్, స్పోర్ట్స్ ప్రమోషన్స్ సొసైటీ అధ్యక్షులు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు మొదట మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం ధర్మపురి శ్రీనివాస్ చిత్రపటానికి స్పోర్ట్స్ ప్రమోషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి.శ్రీనివాస్ కు క్రీడలంటే ఎంతో ఇష్టమన్నారు. నిజామాబాద్ జిల్లాలో క్రీడా మైదానం కోసం ఎంతో కృషిచేసిన ఘనత డి.శ్రీనివాస్ అని ఆయన కొనియడారు. నిజామాబాద్ జిల్లా ప్రజల కోసం పాటుపడ్డారని అన్నారు. నిజామాబాద్ నగర తొలి మేయర్ నిజామాబాదు స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ అధ్యక్షులు ధర్మపురి సంజయ్ నేతృత్వంలో ఈ క్రీడా పోటీలు స్థానిక పాత కలెక్టర్ మైదానంలో పోటీలు సాగనున్నాయి. ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా సుమారు 150 పాఠశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ చాటనున్నారు. మార్చ్ ఫస్ట్ తర్వాత మధ్యాహ్నం నుండి మాజీ మేయర్ డి.సంజయ్ హాజరై క్రీడాకారులకు కావలసిన వస్తువులు గురించి అడిగి తెలుసుకున్నారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, బాస్కెట్ బాల్ అంశాల్లో పోటీలు జరగనున్నాయి. మొదటి రెండు స్థానాల్లో గెలుపొందిన వారికీ నగదు ప్రోత్సాహంతో పాటు వ్యక్తిగత బహుమతులు అందించారు. ఆ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులందరికి మధ్యాహ్నం భోజనం వసతి కల్పించారు. అనంతరం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ బాస్కెట్ బాల్ అంశాల్లో పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు సాయిలు, పేటా సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలపై జరిగే లైంగిక నేరాలపై అవగాహన సదస్సు

**అక్షర విజేత గట్టు**

జోగులాంబ గద్వాల నియోజకవర్గం గట్టు మండలం లో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు చదువు ప్రాముఖ్యత,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు లైంగిక వేదింపులపట్ల చైతన్యం చేయుటకు గట్టు ఎస్సై కే టీ మల్లేష్ ఆధ్వర్యంలో గట్టు లోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్ లో నిర్వహించిన పిల్లల పై జరిగే లైంగిక నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గట్టు ఎస్సై కేటి మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాలికల బంగారు భవిష్యత్తు కు వెలుగులు అందించాల్సిన బాధ్యతా ప్రతి ఒక్కరి పై ఉన్నదని అన్నారు.బాలికలు చదువు పై దృష్టి పెట్టాలని శ్రద్ధ తో ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని,ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఆ దిశగా కృషి చెయ్యాలని అన్నారు.బాలికల పై జరిగే లైంగిక వేదింపులకు కొత్త చట్టాల ప్రకారం శిక్షలు కఠినంగా ఉన్నాయని ఈలాంటి కేసులలో ఉండే నిందితులు జైలు శిక్షలు అనుభవించడం తో పాటు భవిష్యత్తు లో వారు ప్రభుత్వ లేదా ప్రైవేట్ జాబ్ లకు అర్హతలు కోల్పోతారని,అలగే పెళ్లి సంబంధాల సమయంలో సమాజంలో వారి పై చెడు అభిప్రాయం ఉంటుందని అన్నారు.తల్లి తండ్రులు కూడా తమ పిల్లల పై నిఘా పెట్టాలని, వారి ప్రవర్తన లో వచ్చే మార్పులను గమనించాలని,రోజు వారిగా వారు కళాశాలకు లేదా పాఠశాలకు వెళ్తున్నప్పుడు ఎవరితో స్నేహం చేస్తున్నారు వారు ఏలాంటి చెడు అలవాట్లకు అలవాటు అవుతున్నారు అనే విషయాలు గమనించాలని,తల్లీ దండ్రులు పిల్లలతో రోజు మాట్లాడుతూ వారి సమస్యలనూ ఎప్పటికప్పుడు తెలుసుకోవడం వల్ల బాలికలు తమ సమస్యలనూ స్వేచ్ఛగా చెప్పేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.విద్యార్థులకు అవసరం మేరకు మొబైల్స్ వాడాలని దుర్వినియోగం చేయొద్దని,చెడు వ్యసనాలకు అలవాటు అయి విద్యార్థులు బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని సూచించారు.బాలికలు లేదా మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే సంబంధిత పోలీస్ లేదా షి టీం నం 8712670312లేదా డయల్ 100 కు కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు ఆక్కడకు చేరుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలియజేశారుజిల్లా లో బాలికలు,మహిళల పై జరిగే నేరాల పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది,అయ కేసులలో నిందితులుగా ఉన్నా వారికి తప్పకుండా శిక్షలు పడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల్లో ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలి

## గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలి.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు అయ్యేలా వైద్యాధికారులు చూడాలి.

## అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విజయ డైరీ పాలని వాడాలి.

## . జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి.

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :**





సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన జిల్లా అధికారులతో సమ్మిళిత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, ప్రైమరీ హెల్త్ సెంటర్ల లో సీజనల్ వ్యాధుల బారిన పడిన వారికి తక్షణమే చికిత్స అందించే ఏర్పాట్లు ఉండాలని, ముఖ్యంగా డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా చూడాలని, అన్ని ఆసుపత్రుల్లో ఎలాంటి మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందిస్తున్న సేవలపై మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో విజయ డైరీ పాలనే వాడాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యం కొరత లేకుండా చూడాలని, నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని, ముఖ్యంగా ప్రజలు దోమల బారిన పడకుండా ఫాగింగ్ చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, రక్షిత మంచినీటిని ప్రజలకు అందించేలా మండల ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే ఎక్కడైనా విద్యుత్ లైన్లు లూజుగా ఉన్నట్లయితే వాటిని సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రుణమాఫీలో భాగంగా ఇప్పటికీ రుణమాఫీ కాని వారికి మూడు రోజుల్లో కుటుంబ వివరాలను ఆన్ లైన్ లో అప్డేట్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ విషయంలో అధికారులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణ చంద్ర, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లాభాలకు ఏఐటీయూసీ వ్యతిరేకం కాదు

## కార్మికుల కొనుగోలు శక్తి పెంచకుండా ఆర్థిక పురోగతి సాధించలేము

## మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్

**అక్షర విజేత మహేశ్వరం**








ఏఐటీయూసీ కార్మిక సంఘంగా పెట్టుబడిదారీ లాభాలను వ్యతిరేకించడం లేదని ఆర్థిక అభివృద్ధి సాధించాలి అంటే కార్మికుల కొనుగోలు శక్తి పెంచాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రభుత్వాలను కోరారు
ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలనేపథ్యంలో తుక్కుగూడ లో బీ . దత్తు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సెమినార్ మన ఆర్థిక లాభాల కోసమా ప్రజల కోసమా అనే అంశంపై జరిగిన, సెమినారులో ప్రొఫెసర్ నాగేశ్వర్, ప్రసంగించారు భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే ఉత్పత్తి శక్తులకు ఆదాయాన్ని పెంచాలని అది కాకుండా ఉత్పత్తులను పెంచడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించలేము అని ప్రజల దగ్గర కార్మికుల దగ్గర కొనుగోలు శక్తి లేకపోతే పారిశ్రామిక ఉత్పత్తులను ఎవరు కొనుక్కోవాలని ఆయన అన్నారు ఏఐటీయూసీ ప్రారంభించిన నాటినుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆర్థిక పోరాటాలు వర్గ పోరాటాలు నిర్వహిస్తున్నదని కానీ ప్రభుత్వాలు వాటిని పెడచెవిన పెట్టి పెట్టుబడుదారులకు లాభాలు చేకూర్చే విధంగా తమ యొక్క ఆర్థిక విధానాలను మార్చుకుంటున్నాయని ఆయన విమర్శించారు,
ప్రభుత్వాల ఆర్థిక విధానాలలో మార్పు రాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత మాత్రం అభివృద్ధి కాలేదని ఆయన తెలిపారు పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చే ప్రభుత్వాలు పేదలకు కష్టజీవులకు కార్మికులకు ఎందుకు రాయితీలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు,నరేంద్ర మోడీ తీసుకొచ్చిన కార్మిక కర్షక వ్యతిరేక చట్టాలు భారతదేశ ఆర్థిక విధానానికి కూడా గుడ్డలు పెట్టి లాంటివని ఆయన అన్నారు కార్పొరేట్లకు మాత్రమే ఉపయోగపడే చట్టాలను తేవడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుందని ఆయన అన్నారుఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అధ్యక్షతన ఈ సెమినార్ కార్యక్రమం జరిగిందిఈ సెమినారులో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు,రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్,సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాసన ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, అధ్యక్షుడు వాసిరెడ్డి, సీతారామయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రత్నాకర్ రావు, ప్రేమ పావని, పల్లా దేవేందర్ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి,జిల్లా కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ, కే చంద్ర యాదవ్, సామెడి శేఖర్ రెడ్డి, హరి సింగ్ నాయక్,ఎస్ మల్లేష్ టి నరసింహారెడ్డి వెంకన్న ఎం శ్రీను రంగారెడ్డి మహేశ్వరం మండల అధ్యక్ష కార్యదర్శులు దేవేందర్ గౌడ్, రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అభినందనలతో....బీ దత్తు నాయక్ ఏఐటీయూసీ జిల్ల కార్యదర్శి

# జాతీయ రహదారిపై సువర్ణ పురం గ్రామస్తుల ఆందోళను

**అక్షర విజేత ముదిగొండ:-**

ముదిగొండ వద్ద ఖమ్మం కోదాడ జాతీయ రహదారిపై సువర్ణపురం గ్రామస్తుల ఆందోళన.జాతీయ రహదారిపై సువర్ణపురం వెళ్ళేందుకు అండర్ పాసు ఇవ్వకపోగా ఇచ్చిన దారిని మూసివేసిన హైవే అధికారులు...
రహదారిపై గ్రామానికి వెళ్ళేందుకు దారి కలిపించాలని గ్రామస్తుల ఆందోళన.ద



# పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలోని జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు యూత్ ఫెస్ట్ లో భాగంగా, నెహ్రూ యువ కేంద్రంలో సోమవారం నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలోని 13 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9,10వ తరగతి విద్యార్థులకు హెచ్.ఐ.వి, ఎయిడ్స్, టిబి పై అవగాహణ నిర్వహించారు. ఇందులో మొదటి ప్రైజ్ (1000 రూపాయలు క్యాష్ ప్రైజ్), జిహెచ్ఎస్ కోటగల్లి కు చెందిన చంద్రజ, శర్వాజ్, ద్వితీయ స్థానం (750 రూపాయలు క్యాష్ ప్రైజ్) కు చెందిన జిహెచ్ఎస్ కుమార్ గల్లి స్వాతి, కావేరి, అలాగే తృతీయ స్థానం (500క్యాష్ ప్రైజ్) విజయ్ సాయి బోధన్ బూస్ర, జవేరియా కు రావడం జరిగింది. ఇట్టి ప్రైజ్ లు అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య ఆధికారిణి దేవి నాగేశ్వరి, జిల్లా యూత్ కో-ఆర్డినేటర్ శైలి బెల్లాల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్, ఘనపూర్ వెంకటేశ్వర్లు, డీపీఎం సుధాకర్, జిల్లా సైన్స్ అధికారి కస్తూరి గంగా కిషన్, జిల్లా టిబి కో-ఆర్డినేటర్ రవి గౌడ్, నవీన్, వివిధ పాఠశాలల విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు.

# కొమురవెల్లి దేవాలయ ఉద్యోగుల కార్యవర్గ సమావేశం



**అక్షర విజేత, కొమురవెల్లి:**

శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ అర్చక ఉద్యోగుల కార్యవర్గ సమావేశం శ్రీ మల్లికార్జున అతిథి గృహంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలు యాదగిరిగుట్ట వేములవాడ బాసర కొండగట్టు భద్ర శేషం కొమరవెల్లి అయిన జేఏసీ సమావేశం ఈనెల 20వ తారీకు రోజున వేములవాడ లో జరిగే జేఏసీ సమావేశం హాజరవుటకు గురించి ఏకగ్రీవంగా నిర్ణయించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా 888 జీవో సవరణ, పెన్షన్ ఫౌండ్ డిపాజిట్ చేయుట, ప్రభుత్వం తరఫున హెల్త్ కార్డు ఇచ్చుట, క్యాడర్స్ స్టెంత్ రివైజ్ చేయుట, గతంలో మాదిరిగా నాలుగవ తరగతి సిబ్బందికి జమ దారి పోస్టు చేయుట, సిజిఎఫ్ ఇతర నిధులు వృద్ధి నిలుపుట, పైన చేసే డిమాండ్స్ జేఏసీ చైర్మన్ ఆధ్వర్యంలో సాధన కొరకు 25 తారీకు రోజున వేములవాడలో జరిగే కార్యక్రమానికి మా దేవాలయం తరఫున మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు బి నవీన్, సంయుక్త కార్యదర్శి ఎం భాస్కర్, కోశాధికారి రవి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలానికి పొట్టి శ్రీరాములు పేరు యధాతంగా కొనసాగించాలి

## తాసిల్దార్‌కు వినతి పత్రం మండల ఆర్యవైశ్య సంఘం డిమాండ్

**అక్షరవిజేత,చారకొండ:**
తెలుగు విశ్వవిద్యాలానికి పొట్టి శ్రీరాములు పేరు యధాతథగా కొనసాగించాలని సోమవారం మండలంలో చారకొండ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండలఅధ్యక్షులువిడియాలశ్రీనుమాట్లాడుతూ తెలుగు మాట్లాడే రెండు రాష్ట్రాల ప్రజల కోసం స్వతంత్ర సమరయోధులు పొట్టి శ్రీరాములు 56 రోజులుఅమరణనిరాహారదీక్షచేసి,ప్రాణాలర్పించి భాషా పయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ సాధించిన మహనీయుని గుర్తుంచుకునే విధంగా ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు పొట్టి శ్రీరాములు పేరును నియమించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి క్యాబినెట్ సమావేశంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సూరవరం ప్రతాపరెడ్డి పేరును ఖరారు చేశారు.కావున యధాతతంగా తెలుగు విశ్వవిద్యాలయానికి తిరిగి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని,పేరు మార్పు విషయం ప్రభుత్వం మరోసారి



ఆలోచించాలని,తాసిల్దార్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం అందించడం జరిగింది.వినతి పత్రం అందించిన వారిలో చిత్తూరి రమేష్,రేజింతల నరసింహ,పానుగంటి అంజయ్య,వాసప ేరమే శ్వర్,కూనపాండు,గార్లపాటి వెంకటయ్య,తోట రాజు,రేజింతల అశోక్,వీరమల్ల కర్ణాకర్,పోల రవి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 13 మందికి 26,000/- వేల రూపాయల జరిమానా

**అక్షర విజేత గజ్వేల్**
గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 13, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సౌమ్య, ముందు హాజరుపరచగా విచారణ చేసి 13 మందికి ? 26,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడంజరుగుతుందన్నారు.

# ఊరి రోడ్లకు మరమ్మత్తులు చేసిన బిఎన్ఆర్

**అక్షర విజేత ఎర్రుపాలెం:**
ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదల ఉధృతృకి రోడ్లు కోతకు గురై రహదారులన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యినందున రామన్నపాలెం గ్రామ ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్న విషయం గ్రామ పెద్దలు బిఎన్ఆర్ దృష్టికి తీసుకో రాగా ఆయన మానవతా దృక్పథం స్పందించి రోడ్డు మరమ్మతులకు జెసిపి తెప్పించి కొబ్బరికాయ కొట్టి సోమవారం పనులు ప్రారంభించారు.ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామం వరద తాకిడికి రోడ్లన్నీ గుంతలు ఏర్పడి రైతులు పొలాలకు వెళ్లాలంటే గండ్లు పడి అరకలు, గేదెలు వెళ్లే పరిస్థితి లేక నానా అవస్థలు పడుతున్న తీరును చూసి చలించిపోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నవతరం గ్రూప్ ఫౌండర్ బొబ్బిలి పాటి నాగేశ్వరరావు (బి ఎన్ ఆర్ ) ముంపుకు గురైన రోడ్లు, గండ్లు కు తన సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించి తమ ఊరు రుణం తీర్చుకున్నారు. ఇటీవల కాలంలో కూడా ఎందరో పేద అనారోగ్యులకు ఆపన్న హస్తం అందించిన మానవతావాది.ఎదుటివారి బాధను తన బాధగా భావించి తమ వంతు సాయం అందిస్తూ పేదలకు చేయూతనిచ్చి ఆదుకుంటున్నారు.



కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబురావు,లింగారెడ్డి, వెంకటేష్ రెడ్డి,లోకయ్య, నందిగామ సందీప్, శ్యామ్, కాంతారావు, మోష్ ,చిన్న రవి, దానయ్య, రమేష్,కనక రత్నం తదితరులు పాల్గొని మా విన్నపాన్ని మన్నించి గ్రామ రోడ్లకు మరమ్మత్తులు చేయించిన బొబ్బిలిపాటి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు

# చలో సంక్షేమ భవన్ ను ముట్టడించిన కెవిపిఎస్ కుల వివక్ష పోరాట సంఘం నాయకులు

**అక్షర విజేత గజ్వేల్:**
సిద్దిపేట జిల్లా నుండి చలో సంక్షేమ భవన్ ముట్టడి ని ఉద్దేశించి కెవిపిఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భక్కెల్లి బాలకిషన్,ఉపాధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి,జిల్లా నాయకులు తలారి దుర్గయ్య,పొట్టోళ్ల దాస్, కాసుల బాలరాజు,ఎడమ వెంకటేష్ లు హైదరాబాద్ సాంఘిక సంక్షేమ భవన్ ముట్టడికి బయలుదేరారు.అనంతరం జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్,ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని,కనీస వసతులు లేకుండా బిల్డింగ్ లు ఉన్నాయి అని అన్నారు.జగదేవపూర్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కొండపాకలో ఒక ప్రైవేట్ బిల్డింగ్ లో కొనసాగుతుందని,అక్కడ 600 మంది విద్యార్థులు ఉంటే నాలుగు టాయిలెట్స్ ఉన్నాయని,అనేక ఇబ్బందులు పడుతున్నారని, చుట్టు ప్రహరీ కూడా లేదని విద్యార్థులకు బాత్రూం డోర్లు కూడా లేవని అన్నారు.మర్కుక్ లో ఉన్న పోలీస్ క్వార్టర్స్ భవనాన్ని జగదేవపూర్ బాలికల సోషల్ వెల్ఫేర్ కు కేటాయించారని, కానీ బిల్లింగ్ లోకి మార్చడం లేదని అన్నారు.అధునాతమైన బిల్డింగ్ మర్కుక్ లో ఉందని అక్కడ మారితే పిల్లలకు అన్ని విధాల సౌకర్యాలు ఉన్నాయని అన్నారు.ఇప్పటికైనా అధికారులు చొరవ చేసుకుని జగదేవపూర్ బాలికల పాఠశాలను మర్కుక్ భవనముల కు తక్షణమే మార్చాలని కోరారు.లేనిపక్షంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరెట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మేస్ చార్జి 2500 పెంచాలని,టి హెచ్ విద్యార్థులకు ప్యాకెట్ మనీ రెండు వేల రూపాయలు ఇవ్వాలని,173 అద్దె భవనాల స్థానంలో సొంతభవనాలు నిర్మించాలని,పెచ్చులు ఊడుతున్న భవనాలను తక్షణమే మరమ్మత్తులు చేపించాలని అన్నారు.విద్యార్థులకు మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేపించాలని,ప్రభుత్వ డాక్టర్ హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక ఇన్చార్జిగా ఉండాలని,సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు.మెనూ అమలుకు టెండర్లు పిలవాలని మెనూ ప్రకటన చేసే సక్రమంగా అమలు చేయాలని అన్నారు.ఖాళీగా ఉన్న హెచ్ డబ్ల్యు ఓ ఏ ఎస్ డబ్ల్యూ ఓ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని హెచ్డబ్ల్యూ హాస్టల్ కు సమీపంలో స్థానికంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు.సంక్షేమ హాస్టల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని అన్నారు.డి ఏ హెచ్ హాస్టల్లో కేటరింగ్ పద్ధతిని తొలగించి రెగ్యులర్ లేదా అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులను నియమించాలని అన్నారు. హాస్టల్ నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించాలని అన్నారు.




## విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ రిలే నిరాహార దీక్ష...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**
దేవరకొండ ఎస్ఎఫ్ఎ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎస్ఎఫ్ఎ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ప్రజాతంత్ర బాధ్యులు నల్ల వెంకటయ్య ఈ దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాలలు వేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 540 గురుకులాలు ఉంటే ఆ గురుకులాలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శించారు.




## దేవరకొండ పట్టణంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలి...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**
దేవరకొండలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ.. గతంలో కేంద్ర ప్రభుత్వం 2019లో వేతనాల కోడ్ 2020లో కోడ్ ఓఎస్హెచ్ కోడ్ సామాజిక భద్రత కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిందని కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు.



## కళ్యాణ చక్రవర్తి ది ముమ్మాటికి హత్యే..

- న్యాయం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం
- టూ టౌన్ పోలీసుల నిర్లక్షవైఖరి
- తాము చెప్పినట్టే పిర్యాదు రాయాలంటూ సిఐ వత్తిడి
- విలేకరుల సమావేశంలో మృతిని బంధువులు ఆవేదన

**అక్షర విజేత ఖమ్మం :-**
మా కుమారుడు కళ్యాణ చక్రవర్తి ది ఆత్మహత్య కాదు ముమ్మాటికి హత్యేనని మృతిని తండ్రి మల్లినేని ప్రసాద్, బాబాయిలు మల్లినేని భాస్కర్, వెంకటేశ్వర్లు, మామయ్య వెంకటనారాయణ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మల్లినేని కళ్యాణ్ చక్రవర్తి (29) గతంలో ఖమ్మంలో ఉద్యోగం చేశాడు. ఆ సమయంలో తన స్నేహితులకు అప్పుగా డబ్బులు ఇచ్చాడన్నారు. ఈనెల 15న ఇందిరానగర్లో గతంలో తాను కిరాయి కున్న రూమ్ దగ్గరకు డబ్బుల వసూళ్లకు వెళ్లి అడిగినప్పుడు ఇద్దరు బుల్లెట్ పై బెదిరించారని కొందరు స్థానికులు చెప్పారని ఆరోపించారు. ఖమ్మం వచ్చిన కళ్యాణ్ చక్రవర్తి సాయంత్రం 4:15 గంటలకు కనస్ట్రక్షన్ జరుగుతున్న బిల్డింగ్ మీద నుండి పడి చనిపోతే రాత్రి 7:45 కి పోలీసులు సమాచారం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాన్ని అన్నం శ్రీనివాసరావు ద్వారా మార్చురుకి తరలించారన్నారు. కానీ మృతుని తల వెంట్రుకలు గోడపై అతికి ఉన్నాయని, రెండు కాళ్లు, చేయి విరిగిపోయి ఉన్నప్పటికీ ఆత్మహత్యగా సృష్టిస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. కళ్యాణ్ చక్రవర్తి ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని అప్పు తీసుకున్న వారి నుండి డబ్బులు వసూలు చేయడానికే ఖమ్మం వచ్చాడని అన్నారు. ఖమ్మం టూ టౌన్ లో ఆత్మహత్య కాదు ఇది హత్య అని ఫిర్యాదు చేయటానికి వెళితే అక్కడ సీఐ నేను చెప్పినట్టుగా ఫిర్యాదు రాసిస్తేనే తీసుకుంటామని చెప్పి ఫిర్యాదు తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఎటువంటి విచారణ చేపట్టలేదని, మృతుని ఫోన్ కాల్ ఆధారంగా విచారం జరపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. తాము ఎంతటి న్యాయ పోరాటానికి సిద్ధమని, జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.



# డంపింగ్ యార్డ్ మార్చాలని ధర్నా నాలుగవ రోజుకి చేరిన నిరసను

**అక్షర విజేత ఖమ్మం :-**

డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ ధర్నా నాల్గవ రోజుకు చేరిన విషయం అందరికీ తెలిసినదే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మనకి మద్దతు తెలుపుటకు విచ్చేసిన సిపిఐ జిల్లా సెక్రెటరీ పోటు ప్రసాద్ గారికి జిల్లా కార్యవర్గం సభ్యులు మేకల శ్రీనివాస్ రావు గారికి మరియు ఇడ్లీ గరం బండ్ల యూనియన్కిలంబాడి పోరాట హక్కుల్ల సమితి స్టేట సెక్రటరీ బానోత్ బద్రునాయక్. వీర నరిమనుల ఆసయ సాధన సమితి కార్య దర్శి మరియు అధ్యక్షులు మామిడాల జాన్సీ. భూక్యా ఉపేంద్ర భాయ్ మన డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ తరఫున పేరుపేరునా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో సోమయ్య గారు బోడ వీరన్న గారు బాబు గారు పోటుకళావతి గారు పగడాల నాగేహ్వారావు గారు . గాలి క్రాంతి కుమార్ గారు . నాగచారి గారు పాలడుగు నాగేశ్వరావు గారు రాము గారు వెంకన్నగారు భానోత్ చందర్రావు గారు విజయ గారు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి గారు నల్లమోతు కోటేశ్వరరావు



శెట్టి రవీందర్ జెండాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

# డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి

**అక్షర విజేత నర్సంపేట**

డయల్ యువర్ నర్సంపేట నర్సంపేట డిపో పరిధిలో గల అన్ని గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కొరకు సలహాలు మరియు సూచనలు చేయుటకు 23/09/2024 సోమవారం రోజు సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు సమయం కేటాయించడం జరిగినది అని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 9959226052,7382926166 నంబర్లకి ఫోన్ చేయగలరని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి కోరారు.



# రాంకీ పవర్ ప్లాంట్ పరిశ్రమలు,తాండ రోడ్డు,మరియు కమ్యూనిటీ ఫంక్షన్ హల్ కి భూమి కేటాయింపు పై ప్రజావాణి లో పిర్యాదు చేసిన కౌన్సిలర్ శంకర్ నాయక్

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ తండా, దుండిగల్ తండా లో విచ్చలవిడిగా వాయుకాలుష్యం వదులుతూన్నారు ఒక పక్క కండ్ల మంట మరో పక్క ఘుటైనా వాసనాతో తాండ ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పుడిప్పుడే కొత్తగా అపార్ట్మెంట్లు విల్లాలు ఈ ప్రాంతంలో భారీగా వెలుస్తున్నాయి మరి అవి కొనుకున్నే ప్రజలు వారి కుటుంబాల పరిస్థితి ఏమిటి ఇప్పటికి ఇక్కడి తాండలలో ఎప్పుడు రాని రోగాలతో తీవ్ర శ్వాసకొస వ్యాధులకు చాలా మంది మహిళాలు ప్రజలు చనిపోతున్నారు కొందరు అయోమయం లో ఉన్నారు కాజీపల్లి గడ్డ పోతారం పరిశ్రమల దాటికి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాంకీ పరిశ్రమలో ఏర్పాటు చేసిన పవర్ ప్లాంట్ పొగ తో ఊపిరి ఆడలేని పరిస్థితిలో గాటైనా వాసనలు వెదజల్లుతు భయభ్రాంతులకు గురి చేస్తుంది ఎలా ఇక్కడి ప్రజల పరిస్థితి ఎలా బ్రతికేది సుమారు 5 కిలోమీటర్లు ఈ పరిశ్రమల బాధితులు ఉన్నారు పీసీబీ కట్టడి చేస్తుందా ప్రజలు వీటికి బలి కావాలా ప్రభుత్వం పట్టించు కోవాలి అమాయక ప్రజలను కాపాడాలనీ ప్రజలు కోరుకుంటున్నారు

దశబ్దకాలంగా రోడ్డు సౌకర్యం లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న 20సంవత్సరాలు గా మా రోడ్డుకు ఎవరు పట్టించుకోవడం లేదని పిర్యాదులో పేర్కొన్నారు ముందు ఇండస్ట్రీ రోడ్డు గా ఇప్పుడు ఆర్ బి రోడ్డు అంటున్నారు ఈ రోడ్డు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గిరిజన తండాలంటే చిన్న చూపు చూస్తున్నారు అని పేర్కొన్నారు రోడ్డు పొల్యూషన్ ఇలా రక రకాలుగా తండా ప్రజలపై అని వర్గాలవారు దాడులు చేస్తున్న పట్టించుకునే వారు లేరని పిర్యాదులో పేర్కొన్నారు. ఇది ఇలా ఉంటే 2022 లో బంజారా కమ్యూనిటీ ఫంక్షన్ హల్ నిర్మాణమునకు సి ఎస్ ఆర్ నిధులు ఇవ్వడానికి కొన్ని కంపెనీలు ముందుకు వచ్చింది భూమి కేటాయించండి అంటే నిర్లక్ష్యం చేస్తున్నారు అని మరొక్క పిర్యాదులో పేర్కొన్నారు కౌన్సిలర్ శంకర్ నాయక్. ఇలా ప్రజా వాణిలో మూడు పిర్యాదు చేసారు ఇప్పుడైనా అధికారులు స్పందించి మా రోడ్డు ఇక్కడి పరిశ్రమల పొల్యూషన్ విడుదల చేసే కంపెనీలపై చర్యలు బంజారా కమ్యూనిటీ ఫంక్షన్ హోల్ కి 1000గజాల భూమి కేటాయించి ఇస్తారని ఆశిస్తున్నాము అని శంకర్ నాయక్ ఆశభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్ విజయ్ నాయక్ నరేందర్ నాయక్ మదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# బాలికల భవిష్యత్తు కు వెలుగులు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**అక్షర విజేత గద్వాల్ టౌన్**

లైంగిక వేధింపుల పై మౌనం వీడండి పోలీస్ సహాయం పొందడిండిజిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అయ పోలీస్ స్టేషన్ ల పరిదిలో పాఠశాలలు,కళాశాలలో మరియు గ్రామాల్లో పిల్లల పై జరిగే లైంగిక నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించిన పోలీస్ అధికారులు బాలికల మంచి భవిష్యత్తు కు వెలుగులు అందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని మరియు వారు ఏలాంటి వేదింపులకు నిరాదరణకు గురైన బాధిత బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి వేదింపుల నుండి బయట పడాలని ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు అన్నారు.సోమవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు బాలికల పై ఏలాంటి లైంగిక వేదింపులు జరిగిందుకు అష్కారం ఉంది, అలాంటి నిందితుల పై నమోదు అయ్యే పోక్సో కేసులు, వాటి శిక్షలు, తద్వారా భవిష్యత్తు లో వచ్చే జాబ్స్ కోల్పోవడం,స్మార్ట్ ఫోన్ దుర్వినియోగం, చదువు ప్రాముఖ్యత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు లైంగిక వేదింపులపట్ల చైతన్యం చేయుటకు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఒక పాఠశాల/ కళాశాల మరియు ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని విద్యార్థులకు , తల్లిదండ్రులకు పిల్లల పై జరిగే లైంగిక నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ బాలికల బంగారు భవిష్యత్తు కు వెలుగులు అందించాల్సిన బాధ్యతా ప్రతి ఒక్కరి పై ఉన్నదని అన్నారు. బాలికలు చదువు పై దృష్టి పెట్టాలని , శ్రద్ధ తో ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఆ దిశగా కృషి చెయ్యాలని అన్నారు.బాలికల పై జరిగే లైంగిక వేదింపులకు కొత్త చట్టాల ప్రకారం శిక్షలు కఠినంగా ఉన్నాయని ఈలాంటి కేసులలో ఉండే నిందితులు జైలు శిక్షలు అనుభవించడం తో పాటు భవిష్యత్తు లో వారు ప్రభుత్వ లేదా ప్రైవేట్ జాబ్ లకు అర్హతలు కోల్పోతారని, అలగే పెళ్లి సంబంధాల సమయంలో సమాజంలో వారి పై చెడు అభిప్రాయం ఉంటుందని అన్నారు.తల్లి తండ్రులు కూడా తమ పిల్లల పై నిఘా పెట్టాలని, రోజు వారిగా వారు కళాశాలకు లేదా పాఠశాలకు వెళ్తున్నప్పుడు ఎవరితో స్నేహం చేస్తున్నారు వారు ఏలాంటి చెడు అలవాట్లకు అలవాటు అవుతున్నారు అనే విషయాలు గమనించాలని, అవసరం మేరకు మంచి పనులకు మొబైల్స్ వాడాలని దుర్వినియోగం చేయొద్దని, చెడు వ్యసనాలకు అలవాటు అయి బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని సూచించారు.బాలికలు లేదా మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే సంబంధిత పోలీస్ లేదా షి టీం నం 8712670312లేదా డయల్ 100 కు కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు ఆక్కడకు చేరుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలియజేశారు.జిల్లా లో బాలికలు, మహిళల పై జరిగే నేరాల పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది, అయ కేసులలో నిందితులుగా ఉన్నా వారికి తప్పకుండా శిక్షలు పడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్సై లు, ఆయా పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ లు, పాఠశాలల విద్యార్థులు, గ్రామాల ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఆయా పోలీస్ స్టేషన్ ల పరిదిలో నిర్వహించిన సదస్సుల పాఠశాల కళాశాల మరియు గ్రామం ఐజ హరిహర జూనియర్ కళాశాల డి.ఎస్పి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు శాంతి నగర్ జడ్పీహెచ్ఎస్ శాంతి నగర్ రాజోలి పి హెచ్ ఎస్ రాజోలి మనోపాడ్ ప్రభుత్వ జూనియర్ కాలేజి ,మనోపాడ శాంతి నగర్ సీఐ టాటా బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు గద్వాల్ టౌన్ బాలికల ఉన్నత పాఠశాల, గద్వాల్.గట్టు టి ఎస్ ఆర్ ఎస్ స్కూల్ గట్టు కేటీ.దొడ్డి జడ్.పి.హెచ్.ఎస్ నందిన్నె గద్వాల్ రూరల్- జెడ్ పి హెచ్ ఎస్ అనంతపురం దరూర్ గార్లపాడు ప్రాథమిక పాఠశాల మల్దకల్ జూనియర్ కాలేజి, మల్దకల్.కోదండ పూర్ కోదండ పూర్ జెడ్ పి హెచ్ ఎస్ ఇటిక్యాల సరస్వతి స్కూల్ ఎర్రవల్లి అలంపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లింగన్వాయి.ఉండవెల్లి జెడ్ పి హెచ్ ఎస్ ఉండవల్లి.



## మల్లంపేట పాఠశాలకు ఫర్నీచర్‌ను బహుకరించిన సాయినాథ్ రావు

**అక్షరవిజేత,పాపన్నపేట**

పాపన్నపేట మండల పరిధిలోని మల్లంపేట ఉన్నత పాఠశాల కు ఫర్నీచర్ టేబుళ్ళను కొనుగోలు కోసం అదే గ్రామానికి చెందిన కరణం శివతేజ జ్ఞాపకార్థం వారి తండ్రి సాయినాథ్ రావు నగదును బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి కి నగదు ను అందించారు. ఆయన వెంట మల్లంపేట మాజీ సర్పంచ్ బాపురెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సంతోష, ఎల్ కిషన్, అంగన్వాడి ఉపాధ్యాయులు కరణం కవిత, ఆయా లక్ష్మి తదితరులున్నారు.



## మున్నేరు వరద బాధితుల సహాయార్థం శ్రీ రామకృష్ణ విద్యాలయం 1990 పదో తరగతి బ్యాచ్ వారి ఆధ్వర్యంలో పంపిణీ ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట నాయకులు శ్రీ సాధు రమేష్ రెడ్డి.

**అక్షర విజేత ఖమ్మం :-**

వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీనీ నగరంలోని వెంకటేశ్వర నగర్,బొక్కల గడ్డ, కరుణగిరి, ధంసలాపురం కాలనీ వరద బాధితులకు స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయం 1990 బ్యాచ్ విద్యార్థులు కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో బియ్యం నిత్యవసర వస్తువులను ఉచితంగా దాదాపు 250 మందికి అందజేశారు,స్థానిక వెంకటగిరి ఫ్లైఓవర్ సమీపంలోని గోదాం వద్ద ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితులకు వాటిని అందించారు కాంగ్రెస్ ప్రభుత్వం బాధివతులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జిల్లా మంత్రులు తుమ్మల పర్యవేక్షణలో జిల్లా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రవీందర్, ప్రభాకర్, రాంబాబు,శ్రీనివాస్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





## దేవరకొండ మండలంలో యూటీఎఫ్ సభ్యత్వ నమోదు....

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**

దేవరకొండ మండలంలో రెసిడెన్షియల్ స్కూల్స్ లో సోమవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం పాల్గొని మాట్లాడుతూ.. పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొట్ట ప్రేమయ్య, చిన్న ముత్యాలు, సతీష్, శ్రీను, పొట్ట రాములు, వెంకటయ్య, ప్రశాంత్, రవీందర్, తదితరులున్నారు.



# ప్రజావాణి కి దరఖాస్తులు నిల్ తహసిల్దార్ సునీత

**అక్షరవిజేత,**
తహసిల్దార్ కార్యాలయానికి ఎలాంటి దరఖాస్తులు రాలేదని తాసిల్దార్ అద్దంకి సునీత తెలిపారు.సోమవారం చారకొండ మండలంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మండల పశు వైద్యశాల వీఎల్ఓ షేక్ మదర్,మండల ప్రాథమిక వైద్యశాల హెచ్ ఈవో చారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల ప్రజలు,రైతులు ప్రజావాణి కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండల ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి ఫిర్యాదు చేయాలని,మీరిచ్చిన సమస్యలను సంబంధిత శాఖలఅధికారులుపరిష్కరిస్తారనిఅన్నారు.వివాదమైన సమస్యలు ఉంటే పై



అధికారులకు సూచనల వరకు పరిష్కరిస్తామని తెలిపారు. మండలంలోని వివిధశాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని అన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి . శ్రీనివాస్ రావు ఐపీఎస్ .

**అక్షర విజేత గద్వాల్ టౌన్**
బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 అర్జీలను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ పరిశీలించారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.ఈ రోజు వచ్చిన ఫిర్యాదులలో అక్రమంగా ఇంటిని కూల్చివేయడం గురించి -01



ప్లాట్ కబ్జాకు సంబందించి -01ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వడం లేదనీ -01 భర్త వేదింపులకు సంబందించి -01కుటుంబ తగాదాలకు సంబందించి -02 ఇతర అంశాలకు సంబంధించి -03 ఫిర్యాదులు రావడం జరిగింది.

# పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు సమంజసం కాదు.
## ప్రభుత్వం పునరాలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ డిమాండ్.
## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు సమంజసం కాదని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లక్ష్మీనారాయణ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదు. దేశం గర్వించదగ్గ నాయకుడు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అద్యుడు స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మా గాంధీ ప్రశంసలందుకున్నారు. కాని 02 ఆగస్టు 2024 వ తేదీన జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని కమ్యూనిస్ట్ పార్టీ కోరికను పురస్కరించుకొని, నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పేరు మార్పుకు ఆమోదం తెలపడం పట్ల మన రాష్ట్రంలోనే గాక, ఇతర రాష్ట్రాలలో ఉన్న యావత్ ఆర్యవైశ్యులతో పాటు తెలుగు భాషాభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయం. అందులో ఎంతమాత్రము సందేహం లేదు కాని ప్రతాప్ రెడ్డిని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యంకాదు. సురవరం ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్థం ఏదేని కొత్త ప్రాజెక్టు వారి పేరు పెట్టి సముచిత రీతిలో రవించాలని, అలాగే అమరజీవి పొట్టి శ్రీరాములు భావితరాలకు త్యాగాన్ని తెలియజెప్పే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరును యధాతథంగా ఉంచుటకు పునరాలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ తరపున ప్రభుత్వానికి, అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ పోలిక చైర్మన్ చింతల రవికుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి గాంధీ సురేష్, కోశాధికారి బి.కిరణ్, ఎ.లక్ష్మయ్య, పాల మధుసూదన్, రవికుమార్, ఎ.రమేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బిజెపి మండల ఉపాధ్యక్షుడు సాయి చందు జన్మదిన వేడుక

**అక్షరం విజేత తల్లాడ:**
ఖమ్మం జిల్లా తల్లాడ బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తల్లాడ పట్టణం నందు నిర్వహించిన వేడుకలు పార్టీ నాయకులు పాల్గొని జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు ఖమ్మం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పాల్గొని సాయి చందు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ సాయిచంద్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పార్టీలో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని, పార్టీ అభ్యున్నతికి ఎదుగుదలకు మరింత తోడుపాటు అందించాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ఎడ్ల అశోక్ రెడ్డి, తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, రాయల రమేష్, గాదె కృష్ణారావు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి ఎమ్మెల్యే

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-**
కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై 372 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డపిల్లల పెళ్లి పుట్టినింటి వారికి భారం కాకూడదని ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో అబ్దుల్ రెహమాన్ ఖాన్, ఆర్ఐ విజయ్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.వరద బాధితులకు అన్నారుగూడెంలో 14



# క్వింటాళ్ల బియ్యం వితరణ


**అక్షర విజేత తల్లాడ:**
ఖమ్మంలో వరద బాధితులకు తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన పలువురు దాతలు ముందుకొచ్చి 14 క్వింటాళ్ల బియ్యాన్ని వితరణగా అందించారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాల మేరకు వీటిని సేకరించారు. అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ వార్డు నెంబర్ సూదా నరసింహారావు ఆధ్వర్యంలో బియ్యాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఆదివారం బియ్యాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, మారెళ్ళ కోటేశ్వరావు, సుంకర నాగేశ్వరరావు, గోవిందు నర్సయ్య, సుధా నర్సింహారావు, సుధా శ్రీనివాసరావు, ఇండ్ల రంగా,రాకేష్, పాపారావు,సుంకర వేలాద్రి, తోట వెంకటేశ్వరరావు గ్రామస్తులు ఉన్నారు.



# ప్రజల సంక్షేమ అభివృద్ధికి కృషి ఎమెల్సీ శంభీపూర్ రాజు

**అక్షర విజేత, దుండిగల్ :-**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు శంబిపూర్ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారిస్తామని తెలిపారు





# పి డి ఎస్ యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

అక్షర విజేత గద్వాల్ టౌన్
హైదరాబాద్ లో సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో జరుగు పి డి ఎస్ యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభ, విద్యార్థిలోకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలంలో కేంద్రంలోని శాంతినగర్ బిసి బాయ్స్ హాస్టల్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో "50 వసంతాల స్వర్ణోత్సవ సభల వాల్ పోస్టర్స్" ఆవిష్కరించడం జరిగిందిఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హరీష్ శ్రీను మాట్లాడుతూ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 78 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో పేదలకు ఉచిత నాణ్యమైన కామన్ విద్యా విధానాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు దేశంలో పాలకులు హై స్కూల్ నుండి యూనివర్సిటీల స్థాయి వరకు విద్య ను ప్రైవేట్ కార్పొరేట్ సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు కట్టబెట్టడం వలన విద్యారంగం నేడు పూర్తిగా వ్యాపారమయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు గత 50 ఏళ్ల నుండి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్య, సమసమాజ స్థాపన ధ్యేయంగా %ూణూఖ% గా ఉద్యమిస్తుంది అని అన్నారు హైదరాబాదులో జరిగే 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో 50 ఏళ్ల



విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో నూతన ఉత్తేజంతో భవిష్యత్ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున సంఘటితంగా విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అఖిల్,పవన్ ,రాము అరవింద్ జగదీష్ , సుభాష్,రఘు జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి.
## ..... బీజేపీ ఎస్సీ మోర్చా డిమాండ్.

అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :
ఇటీవల అమెరికా పర్యటనలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగం, రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని డిఈఓ ఆఫీసు ఎదురుగా అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆ పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరెకంటి మొగిలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత ముత్యాలు రావ్, బిజెపి రాష్ట్ర నాయకులు పోతెపాక సాంబయ్య లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పలుమార్లు విదేశీ గడ్డపైన దేశ విద్రోహ విద్వేష పూరిత వ్యాఖ్యలు చేస్తూ, రాజ్యాంగం పట్ల రిజర్వేషన్ల పట్ల అవమానకరమైన విధంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఓసారి భారత మాతపై వ్యంగ్యంగా మాట్లాడటం, పాకిస్తాన్ చైనా బార్డర్ లో భారత సైన్యం శక్తిసామర్థ్యాలను కించపరుస్తూ విమర్శలు చేయడం, దళితులను కేవలం ఓటు బ్యాంకు గా చూసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రిజర్వేషన్లు తొలగిస్తారని అసత్య ప్రచారం చేయడం విడ్డూరమని అన్నారు. దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాహుల్ గాంధీ దేశం పట్ల తన వైఖరి మార్చుకోకపోతే దేశంలో ఎక్కడా తిరగనీయబోమని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు మాస శ్రీను, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చింత శివరామ కృష్ణ, కొమ్ము రాందాస్, వెన్నమళ్ళ మహేష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెళ్ళ కాశమ్మ, మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నర్సింహ, పట్టణ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బీపంగి చంటి, బిజెపి నాయకులు గడ్డం మహేష్, శాంతి స్వరూప్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు తార, సుధారాణి, నీరజ, భవాని, యువమోర్చ నాయకులు సాయి, దొండ ముఖేష్, వేముల పవన్, సోమ రాజు, గండూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని
## ఉద్యమకారుల ఫోరం వినతిపత్రం

అక్షర విజేత:చిగురుమామిడి :
తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యములో ఉద్యమ కారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని చిగురుమామిడి మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ అరుణ్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం తెలంగాణ ఉద్యమ కారుడు, చిగురుమామిడి మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమము ఉవ్వెత్తున ఎగిసి పడడానికి తెలంగాణ అమరవీరులు, ఉద్యమ కారులు అగ్ర పథాన నిలిచారన్నారు. వారి పోరాటాల కు గుర్తింపుగా, తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రతిబింబించే విధంగా ప్రభుత్వాలు ప్రధాన్యతనివ్వాలన్నారు. గత ప్రభుత్వ హయములో ఉద్యమ కారులకు సరైన ప్రాధాన్యత నివ్వలేదని, తగిన సంక్షేమం చూపలేదన్నారు. ఉద్యమ కారులందరు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారని, కాంగ్రెస్ అధికారంములోకి రావడానికి కీలక పాత్ర పోషించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు గుర్పింపునిస్తామని, వారి సంక్షేమం కోసం పథకాలు వర్తింప జేస్తా మని హామీ ఇవ్వడం ఆహ్వానిస్తున్నామన్నారు. ఉద్యమ కారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయములో పూర్తి న్యాయం జరుగుతుందనే సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు. ప్రజా పాలన సమయములో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలాలను జిల్లా కేంద్రంలో ఇవ్వాలని, ప్రతి ఉద్యమకారులకి పెన్షన్ పథకం అమలు చెయ్యాలని, ఆరోగ్యపరమైనటువంటి హెల్త్ కార్డులు,పిల్లలకు ఉచిత విద్య వంటి కార్యక్రమాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి గుర్తు చేస్తూ అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు గూడెపు చిన్న సాయిలు,శ్రావణ్ రెడ్డి, బాబు, మామిడి మొగిలి, భూమ సదానందం, తాటిపల్లి శంకరయ్య,బొజ్జ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారుఅలాగే ఈనెల 27న హైద్రాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు



## మోడల్ స్కూల్ లో అభివృద్ధి పనులకుకి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

అక్షర విజేత చెన్నారావుపేట
చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో మోడల్ స్కూల్లో 30 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్ కు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శిలా ఫలకం వేసి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,చెన్నారావుపేట ఎంపిడిఓ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విశేష్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి

అక్షర విజేత నర్సంపేట
తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారు కావున ప్రతి ఒక్కరు బూత్ స్థాయిలో ప్రతి ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వం నమోదు చేసి రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా అందరూ కృషి చేయాలని కోరారు.బిజెపి నాయకులు మాట్లాడుతూబిజెపి నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి. ప్రభాకర్ రెడ్డిసభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పవిత్ర కార్యంగా భావించాలని, వేడుకగా మార్చాలని అన్నారు. బిజెపి కార్యకర్తల మనోభావాలు దేశభక్తితో ప్రేరణ పొందాయని, భరతమాత సంక్షేమం కోసం, 140 కోట్ల మంది దేశ ప్రజల సంక్షేమం కోసం నిబద్ధమై ఉన్నామని అన్నారు. కొత్త వారిని సభ్యులుగా చేర్చుకొని వారికి ఉపకారం చేశామనే భావన కలిగించకూడదని, దేశ ప్రయోజనాల కోసం వారు ముందుకు రావడం మనకు గర్వకారణం అన్న భావన కలిగించాలని సూచించారు.ఈ కార్యక్రమం అనంతరం పట్టణంలో ప్రముఖులు డాక్టర్ రాజారాం , బాదం రంజిత్ (రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు), మాదారపు సుజిత్ (చార్టర్ అకౌంటెంట్) మరియు తదితరులు బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు..ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీను గడ్డం ఆంజనేయులు బానోత్ వీరన్న జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధ కృష్ణా , పట్టణ కౌన్సిలర్ బోడా గోళ్య బిజెపి నాయకులు బిజెపి మోర్చా మహిళ నాయకులు
తదితరులు పాల్గొన్నారు,ద



## కాగజ్ నగర్ 'గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి'

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
గురుకుల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం గురుకుల ఆధ్వర్యంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి మాట్లాడుతూ.. విద్యాహక్కు చట్ట ప్రకారం అన్ని యాజమాన్యాల గురుకుల పాఠశాలల్లో పనివేళలు ఒకే రకంగా ఉండాలని కోరారు. గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలన్నారు.



## ఎంఐఎం పార్టీలో చేరిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
హైదరాబాద్ లోని దారుసలాంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షులు షకీల్, భైంసా మున్సిపల్ చైర్మన్ జావెద్, డిప్యూటీ మేయర్ ఇద్రీస్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి చెందిన మాజీ డిప్యూటీ మేయర్ మీర్ మజాజ్ అలి, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఫయాజ్, పార్టీ నాయకులు అమర్ ఫారూక్ లు ఎంపీ అసదుద్దీన్ సమక్షంలో ఎంఐఎం పార్టీలో చేరారు. వీరికి అసదుద్దీన్ ఓవైసీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మలక్ పేట్ ఎమ్మెల్ హైమద్ బలాల, ఆదిలాబాద్ ఎమ్మెల్యే అధ్యక్షులు జాబిర్, 31వ డివిజన్ ఇంచార్జి కార్పొరేటర్ మునావర్ అలి, కార్పొరేటర్ ఎజాజ్ అహ్మద్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ షహబాజ్ అహ్మద్, అబ్దుల్ రహీం, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కష్ట కాలంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన సహచర మిత్ర బృందం

అక్షర విజేత, నల్లగొండ ప్రతినిధి : ఎప్పుడో చదువుకుని ఎవరి బతుకు వారు బ్రతుకుతూ సహచర మిత్రులను గుర్తుపెట్టుకోవడం ఈ రోజుల్లో గొప్ప విషయమే. ఇలాంటి సంఘటనలు బహు అరుదు. తన తోటి మిత్రుడు అనారోగ్యం తో తుది శ్వాసవిడిచారు. వారి ఆర్థిక స్థితిని గమనించి సహాయాన్ని అందించేందుకు స్నేహితులు, ముందుకు వచ్చిన సంఘటన నార్కట్ పల్లి మండలం అవురవాణి గ్రామంలో జరిగింది. ఆలోచనతోనే తమ సహచర తరగతి మిత్రుడి కుటుంబానికి తమకు తోచిన సహాయాన్ని సోమవారం అందించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం అనారోగ్యంతో తమ మిత్రుడు అకాల మరణం ఆ కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడంతో వారికి మనోధైర్యం నింపేందుకు సహచర క్లాసుమేట్ 2001-02 ముక్కాముల్ల వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి పూర్వ విద్యార్థులు వారికి తోచిన సహాయం 28000 రూపాయలు మృతుడు కుటంబానికి సహయం అందించారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు పూర్వ విద్యార్థి మిత్రులకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగోటి శేఖర్ రత్తిపల్లి



గ్రామానికి చెందిన నర్సిరెడ్డి,లింగస్వామి మరియు ఆంజనేయులు ముక్కముల నాగరాజు బంధువులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ పనులకు రూ. 57 కోట్లు మంజూరు.

- అత్యవసర పనులకు మొదటి ప్రాధాన్యత.
- నియోజకవర్గంలో ఎక్కడ కూడా లో వోల్టేజి సమస్య ఉండొద్దు.
- నాణ్యమైన, భద్రతతో కూడిన విద్యుత్ అందించడమే ప్రధాన లక్ష్యం.
- యాదాద్రి జిల్లా విద్యుత్ అధికారులతో మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.



అక్షర విజేత, నల్లగొండ బ్యూరో : గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం నుండి మునుగోడు నియోజకవర్గానికి రూ. 57 కోట్ల నిధులు మంజూరైనట్లు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వెల్లడించారు. సోమవారం ఆయన యాదాద్రి జిల్లా విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరైన నిధులలో నల్లగొండ జిల్లా పరిధిలోని చండూరు మండలం, చండూరు మున్సిపాలిటీ, గట్టుప్పల్ మండలం, మర్రిగూడెం మండలం, నాంపల్లి మండలం, మునుగోడు మండలాలకు 37 కోట్ల రూపాయలు, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధి లోని సంస్థాన్ నారాయణపూర్, చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ లకు 20 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. మంజూరైన నిధులను అత్యవసర విద్యుత్ పనులకు మొదటగా కేటాయించాలని గ్రామాల వారిగా ఏ ఏ విద్యుత్ అవసరాలు ఉన్నాయనే అంశాలను గ్రామస్తులతో చర్చించి నివేదిక రూపొందించాలని ఆ నివేదిక ప్రకారం ప్రాధాన్యత క్రమంలో విద్యుత్ పనులు మొదలు పెట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో లో వోల్టేజ్ సమస్య ఉండకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని ఆయన గుర్తు చేశారు. కొత్త ట్రాన్స్ఫార్మర్లు, కొత్త లైన్లు, సబ్ స్టేషన్లలో పవర్ ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంపు ను చేపట్టి విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలన్నారు. విద్యుత్ షాక్ వల్ల ఏ ఒక్క రైతు, ఏ ఒక్క వ్యక్తి ప్రాణం పోకుండా భద్రతతో కూడిన నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని సూచించారు. విడతల వారీగా మరిన్ని నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ ఈ సుధీర్ కుమార్, చౌటుప్పల్ డీ ఈ విజయ భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురైన విద్యార్థులు

. చదువుతోనే సర్వం సమకూరుతాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జే మల్లేశం



అక్షర విజేత గజ్వేల్ సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి 2009 -10 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగుపల్లి ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే మల్లేశం మాట్లాడుతూ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతమంటూ చాలా రోజుల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం చాలాఆనందంగా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను గుర్తుంచుకొని 15 సంవత్సరాల తర్వాత కలవడం ఎంతో సంతోషమని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపకలు అందజేసిన విద్యార్థులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ గౌరీ,శంకర్ శర్మ, నరసింహులు, ప్రభాకర్ శ్రీనివాస్, బాలకిషన్, శ్రీనివాస్,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

## సీఐటీయూ మునిసిపల్ కన్వీనర్ తులసిగారి నరసింహ.మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- పెండింగ్ వేతనాలు వెంటనే చెలించాలి అని ఆదిబట్ల మునిసిపల్ సీఐటీయు కన్వీనర్ తులసిగారి నరసింహ ఆధ్వర్యంలో ఆదిభట్ల మునిసిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ కి మెమోరాండం అందజేశారు. సీఐటీయు మునిసిపల్ కన్వీనర్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మునిసిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించడం లేదు, సబ్బులు, నూనె లు సమయానికి ఇవ్వక పోగా, ప్రక్క గ్రామాలకు డ్యూటీ లు వేస్తూ బస్సు సౌకర్యం కల్పించడం లేదు, రిటైర్ అయినా ఉద్యుగుల స్థానం లో వారి కుటుంబం వారి కే ఉద్యోగం కల్పించి తీరాలి అన్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ రంగం జిల్లా కార్యదర్శి డి కిషన్, ఇబ్రహీంపట్నం మునిసిపల్ కన్వీనర్ ఎల్లేష్, ఇబ్రహీంపట్నం రూరల్ కన్వీనర్ సి హెచ్ బుగ్గరాములు, అనిల్ కుమార్, సహదేవ, ఎస్ జగన్, మునిసిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ప్రధాని మోడీ

## -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న వ్యక్తి ప్రధాని మోడీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకొని 15 రోజుల పాటు జరిగే సేవా మహాజ్ఞాన కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో సోమవారం నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ మూడోసారి భారతదేశ ప్రధానిగా సేవాలాందిస్తున్న నరేంద్రమోదీ నేడు ప్రపంచ స్థాయి నాయకునిగా ఎదగడం భారతీయులంతా గర్వించదగ్గ విషయమని అన్నారు. ఆ మహనీయుని జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ సేవా మహాజ్ఞానం కార్యక్రమాలు దేశమంతట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందూర్ జిల్లాలో మొదటి రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భారతదేశన్ని విశ్వగురువుగా నిలబెట్టలనే సంకల్పంతో, భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న నరేంద్రమోడీ జన్మదినానికి జిల్లా వ్యాప్తంగా సేవ కార్యక్రమాలు నిర్వహించి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. నిరంతరం భారతమాతకు సేవలాందిస్తున్న ఆ మహనీయులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.







## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని బెజ్జోరా గ్రామానికి చెందిన పుప్పల హంసకు ఇటీవల ప్రమాదం జరిగి ఆపరేషన్ చేయించుకుని రాడు వేయడం జరిగింది. పుప్పల హంస నిరుపేద కుటుంబం కావడంతో భీంగల్ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధితురాలు విషయమై బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్పందించి తన వంతు ఆర్థిక సహాయం కింద 5వేల రూపాయల భీంగల్ మండల, గ్రామ, కాంగ్రెస్ నాయకులకు అందజేశారు. భీంగల్ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం బాధితురాలు ఇంటికి వెళ్లి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అందించిన 5వేల ఆర్థిక సహాయన్ని బాధితురాలైన పుప్పల హంస కుటుంబానికి అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసినందుకు ఆయను బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మండల, గ్రామ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్రం లో రహదారుల ను ప్రమాద రహితంగా మార్చుతాం.

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.







**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :**

ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న అధునాతన రోడ్డు నిర్మాణ పద్ధతులను తెలంగాణలోనూ అమలు చేస్తామని, అందుకోసం స్మార్ట్ రోడ్ టెక్నాలజీ, ఇంటలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్, ఫ్యూచరిస్టిక్ ఆటోమేటెడ్ కన్స్ట్రక్షన్, ఐసీటీ వంటి అధునాతన పద్ధతులను రోడ్ల నిర్మాణంలో వినియోగించి రోడ్డు ప్రమాదాల మరణాలను తగ్గించడమే కాకుండా రాష్ట్రం లోని రహదారులను ప్రమాద రహితంగా మార్చుతామని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన సచివాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ప్రపంచ బ్యాంక్ రవాణా రంగ ప్రధాన అధికారిణి రీనూ అనుజా.. ప్రపంచబ్యాంకు సహకారంతో మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న రోడ్ల నిర్మాణాలు, వాటి తీరుతెన్నులపై పీపీటీ రూపంలో మంత్రికి వివరించారు. తమిళనాడు, రాజస్థాన్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఐసీటీ ( "ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ" ) సాంకేతికతను ఉపయోగించి రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించారు, ఎంతశాతం మరణాల రేటు తగ్గిందన్న విషయాలను గణాంకాలతో సహా వివరించారు. అంతేకాదు, ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ఆధారిత విధానాన్ని అనుసరించడం వల్ల ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అనుసరిస్తున్న విజన్ కు అనుగుణంగా అర్బన్ ఏరియాలను విస్తరించడం, మెగా క్లస్టర్స్ అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాలను నగరాలతో అనుసంధానించడం, విమెన్ స్కిల్లింగ్ హబ్స్ ఏర్పాటు వంటి నూతన విధానాలను రూపొందించడం ద్వారా రాష్ట్ర ప్రగతిని వేగవంతం చేయవచ్చని తన ప్రజెంటేషన్ లో ఆమె వివరించారు. మరోవైపు రాష్ట్రంలో ఇన్నోవేటివ్ ఫైనాన్స్ మోడల్ ద్వారా ఆర్థిక సహకారం అందించేందుకు అనువైన ప్రాజెక్టుల గురించి రీనూ అనుజా మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వందలాది మంది ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నప్పటికీ గత ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ వహించలేదని.. దానివల్ల ఎందరో అమాయకులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకున్నారని అన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో రోడ్డు భద్రతా ప్రమాణాలు ఏ మాత్రం పాటించలేదని, ప్రమాద బాధితులకు సత్వర చికిత్స అందించేందుకు కనీసం ట్రామా కేర్ సెంటర్స్ ను కూడా నిర్మించలేదన్నారు. కానీ మేం అధికారంలోకి వచ్చాక.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను గుర్తెరిగి.. అత్యంత ప్రమాదకరంగా ఉన్న హైవేలపై ట్రామా కేర్ సెంటర్స్ ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామని.. ఇప్పటికే హైదరాబాద్ – విజయవాడ జాతీయరహదారి పై ట్రామా కేర్ సెంటర్ నిర్మాణంలో ఉందని తెలిపారు. తెలంగాణలో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో వరల్డ్ రోడ్డు కాంగ్రెస్ నిర్ధేశిత ప్రమాణాలను పాటిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో రోడ్ల అభివృద్ధికి ప్రపంచబ్యాంకు సహకారంపై ప్రభుత్వంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని.. మాకు ప్రజల ప్రాణాలు కాపాడటం ముఖ్యమని.. ప్రత్యేక ప్రణాళికలతో వస్తే.. మరోసారి సాధ్యాసాధ్యాలపై సుదీర్ఘంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకుందామని ప్రపంచబ్యాంకు ప్రతినిధులకు మంత్రి వివరించారు. ఈ సమావేశంలో ఆర్ %డ% బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి దాసరి హరి చందన, ఈఎన్సీ మధుసూధన్ రెడ్డి తో పాటు శాఖకు సంబంధించిన సీఈ లు, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు కృషి చేయాలి

## -బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**అక్షర విజేత, ఆర్మూర్ :**



రైతుల అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు నిరంతరం కృషి చేయాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికై, ప్రత్యేకంగా రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్న నేపథ్యంలో, కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ సభ్యులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ, రైతుల సమస్యలను తెలుసుకుంటూ, రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ, రైతుల ఆధార అభిమానాలు పొందాలని కోరారు. కమ్మర్ పల్లి వ్యవసాయ నూతన పాలకవర్గ సభ్యులకు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సూచించారు. నూతన కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, వ్యవసాయ పాలకవర్గ సభ్యులు జైడి మధులత శ్రీనివాస్, రిక్క ముత్తన్న, నరసాపురం జీవన్, కిష్టి చిన్న రాజన్న, బాణావత్ రాములు, రొక్కం సంపత్, లక్ష్మ రంజిత్, కోరిపల్లి లింగారెడ్డి, బూత్ పురం మహిపాల్, అబ్దుల్ నవీద్, జవ్వాజి శ్రీనివాస్, జొన్నల నడిపి భూమయ్య, ముచ్కూర్ సొసైటీ చైర్మన్ దేవేందర్, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు వాహనాలలో హైదరాబాద్ తరలివెళ్లి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యేను కలిసి పుష్ప గుచ్చాలు అందించి, శాలువలు కప్పి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే నూతన కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులను అభినందించి, రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆశయాల మేరకు, సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు కృషి చేస్తూ రైతుల ఆధార అభిమానాలు పొందాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కమ్మర్పల్లి నూతన మార్కెట్ కమిటీ వ్యవసాయ పాలకవర్గ సభ్యులకు పలు సలహాలు, సూచనలు అందజేసారు.

### గోకర్ణంలో శివునికి- మహాబలేశ్వరునికి శశిధర్ రెడ్డి ప్రత్యేక పూజలు

**అక్షరవిజేత, పాపన్నపేట**

కర్ణాటక రాష్ట్రంలోని ఉత్తర కన్నడ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గోకర్ణం మహాబలేశ్వర శివాలయం లో సోమవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి హెూమ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు.ద

చదువుల తల్లి ఒడిలో...క్షుద్ర పూజలు

కలకలం లేపుతున్న తూముకుంట గ్రామ పాఠశాల



# భయభ్రాంతులతో విద్యార్థులు పరుగులు

## చోద్యం చూస్తున్న విద్యాధికారులు

**అక్షరవిజేత,**

వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాత్రి వేళలో గుర్తుతెలియని దుండగులు క్షుద్ర పూజలు నిర్వహించారని గ్రామంలో కలకలం లేపుతున్నాయి. సోమవారం నాడు ఉదయం ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు పాఠశాలకు చేరుకునేసరికి పాఠశాలలకు వచ్చినటువంటి విద్యార్థులు భయభ్రాంతులతో బిక్కుబిక్కుమంటూ దిక్కులు చూస్తూ నిలబడి పోయారు. విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు చెంతకు చేరుకొని ముగ్గుతో రతి ఏర్పాటు చేసి కళ్ళుసీసా,నిమ్మకాయలు,పసుపు,కుంకుమ,బియ్యం వంటివి పాఠశాల ముందు కనిపిస్తున్నాయని భయపడుతూ ప్రధానోపాధ్యాయునితో చెప్పడంతో వాటిని తొలగించి మూఢనమ్మకాలను నమ్మొద్దని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. పాఠశాల ముందు ప్రధానమైన చిన్న ద్వారకం తెరుచుకొని ఉండడం వల్లనే ఈ దుండగులు పాఠశాలలోకి వెళ్లి క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారని గ్రామ ప్రజలు చెప్పుకొస్తున్నారు. ఇదే సంఘటన గత తొమ్మిది నెలల క్రితం క్షుద్ర పూజలు పాఠశాల ఆవరణంలో నిర్వహించారని విద్యార్థులు అధికారుల దృష్టికి వెళ్లిన కూడా అధికారులు ఆ దుండగులపై నిఘవుంచి తగు చర్యలు తీసుకోకపోవడం వల్లనే..మళ్లీ అదే స్థావరంలోకి చేరి క్షుద్ర పూజలు నిర్వహించడం జరిగిందని గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇంతటి కంప్యూటర్ యుగంలో కూడా క్షుద్ర పూజలు చేయడం ఏంటి అని ప్రశ్నానికమైంది..?? ఈ క్షుద్ర పూజలుకు ఎవరు పాల్పడుతున్నారు..?? ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు రావొద్దు అనే ఉద్దేశంతో ఎవరైనా ఈ అవనీయ సంఘటనలకు పాల్పడుతున్నారా..!! అని గ్రామ ప్రజలు వెల్లడిస్తున్నారు. గతంలో జరిగినప్పుడు అధికారులు క్షుద్ర పూజలు చేసిన వారిపై నిఘా లేనందువలన మరోసారి పాఠశాల ఆవరణంలో రతి వేసి క్షుద్ర పూజలు నిర్వహించడం జరిగింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.





# మరణించిన కార్యకర్తల కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**అక్షర విజేత,నారాయణఖేడ్ :**
సంగారెడ్డి జిల్లా ఖేడ్ పరిడిలోని నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన అనుక బలమని భర్త కిష్టారెడ్డి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని మాజి ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వరి కుటుంబ సభ్యులను మరణించి కార్యకర్తల కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇస్తూ అండగా ఉంటామన్నారు. అనంతరం పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డీ, గ్రామ తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర చారీ, తాజా మాజీ ఉప సర్పంచ్ రాంచందర్ రావు , మక్బూల్,మాజీ వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గంగా రెడ్డి, సంజీవ్ రెడ్డి, గ్రామస్తులు హైమాడ్, నబీ, కృష్ణ, పేరయ్య, తదితరులు ఉన్నారు.



# అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చి వేయాలి -ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**అక్షర విజేత, ఆర్మూర్ :**
బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణంలో గల మంచినీటి బావిని పూడ్చివేసి అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించిన ఫాదర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట మాల సంఘం సభ్యులు, కాలనీ వాసులు ధర్న నిర్వహించి, జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. నిత్యం జనం సంచరించే ప్రాంతంలో చర్చిని ఏర్పాటు చేసి, చర్చి చుట్టూ అక్రమంగా ప్రహరీ గోడను నిర్మించి, మాల సంఘం సభ్యులు, కాలనీవాసులు వెళ్లలేని నడవలేని పరిస్థితి నెలకొందని, వెంటనే చర్చిని మూసివేసి, అక్రమంగా బావిని పూడ్చి వేసి, ప్రహరీ గోడ నిర్మించిన ఫాదర్ పై చర్యలు చేపట్టాలని, అక్రమ కట్టడాలను కూల్చివేయాలని, చర్చిని సైతం మూసివేసి కాలనీవాసులకు సౌకర్యం కల్పించాలని కోరారు. అక్రమ కట్టడాలపై, పూడ్చి వేసిన బావిపై, భీంగల్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, మున్సిపల్ అధికారులు సైతం స్పందించి అక్రమ కట్టడాలను తొలగించాలని భీంగల్ మున్సిపల్ అధికారులు సైతం చర్చి ఫాదర్ కు నోటీసులు జారీ చేయడం జరిగిందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. భీంగల్ మున్సిపల్ అధికారుల ఆదేశాలను సైతం చర్చి ఫాదర్ బేకాతర్ చేస్తూ, తమ మాల సంఘం సభ్యులను, తమ కాలనీ వాసులను తీవ్రమైన పదజాలాలతో దూషిస్తున్నారని, చర్చి ఫాదర్ పై చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు విన్నవించారు. అక్రమ కట్టడాలనుకు తొలగించి తమ కాలనీవాసులో నడిచే విధంగా దారిని గతంలో మాదిరిగా యధావిధిగా దారి ఏర్పాటు చేసి సౌకర్యం కల్పించాలని కోరారు.






# సమస్యలు పరిష్కరించాలని మంత్రి కి వినతిపత్రం సమర్పించిన పంచాయితీ కార్యదర్శులు

**అక్షర విజేత: చిగురుమామిడి**
చిగురుమామిడి మండలం లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రిని మండలం లోని పంచాయితీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి, సెక్రటరీల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సెక్రటరీల మండల అధ్యక్షుడు అజయ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధుల కోరుత వల్లన గ్రామపంచాయతీల రోజువారీ ఖర్చులకు మండలం లో వున్నా సెక్రటరీల జీతాల నుండి ఖర్చు పెడుతున్నామని, చాలీచాలనీ జీతాలతో తీవ్ర మనస్థాపకు గురి అవుతున్నారని,వారు మంత్రికి తెలిపారు, గ్రామాలలో జరుపుకునే బతుకమ్మ దసరా పండుగలకు వీధి దీపాలకు గాని, గ్రామాలలో కుంటూ బడిన అభివృద్ధి పనులకు గాని, కార్యదర్శుల మీద ఆర్థిక భారం పడే అవకాశం ఉన్నదని, గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఆయనే మంత్రినీ కోరారు. పేరుకపోయిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, గ్రామాలలో సెక్రటరీల మీద పని భారం పడకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని కోరారు. ఇటీవల గ్రేట్ 4 పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులర్ అయిన



గ్రామపంచాయతీ కార్యదర్శులకు నాలుగు సంవత్సరాల సర్వీస్ కాలాన్ని కలిపి ఇంక్రిమెంట్లు ఇవ్వాలని సీనియర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, గత నాలుగు సంవత్సరాలుగా ఓ.పి.ఎస్ గా పని చేస్తున్న సెక్రటరీలను జేపీస్ లుగా కన్వర్ట్ చేయాలని వారు మంత్రినీ కోరారు. ఈ కార్యక్రమంలో మండలం లో పని చేస్తున్న కార్యదర్శులు పాల్గొన్నారు

# నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు చేయూత మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**అక్షర విజేత, నారాయణఖేడ్:**
సంగారెడ్డి జిల్లా నాగలిగిద్ద మండలం ముక్తాపూర్ గ్రామానికి చెందిన ప్రేమ్ దాస్ ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 27,000 రూపాయల చెక్కును ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు నిరుపేద కుటుంబాలకు ఎంతగానో చేయూతనిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండరి, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, నాగలిగిద్ద గ్రామ పార్టీ అధ్యక్షులు ధనరాజ్, యువత అధ్యక్షులు దిగాంబర్,శంకర్ తదితరులు ఉన్నారు.



# వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్తింటి ముత్యం రెడ్డి





**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలోగల వేల్పూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియామకమైన కొత్తింటి ముత్యం రెడ్డి తన అనుచరులతో హైదరాబాద్ తరలివెళ్లి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్వగృహనికి వెళ్లి సన్మానించారు. అనంతరం బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, తెలంగాణ రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ను ఆయన స్వగృహంలో ముత్యం రెడ్డితో పాటు అనుచరులు కలిసి సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డిని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడుగు గంగాధర్ ను కలసి పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు కప్పి సన్మానించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడుగు గంగాధర్ లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, నూతల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు, పార్టీ ఆశయాల మేరకు రైతుల అభివృద్ధికి కృషి చేస్తూ, రైతుల ప్రజల ఆధార అభిమానాలు పొందుతూ, పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేయాలని వారు నూతన వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి నాగపూర్ నేషనల్ హైవే అలాట్మెంట్ మార్చాలని బాధితులు ఆందోళను



**అక్షర విజేత ఖమ్మం:-** రఘునాధపాలెం మండలం , రఘునాధపాలెం గ్రామ సర్వే నెం.218లోని ప్రభుత్వం ద్వారా . ఆర్ డి ఎస్ నంబర్ .బి /1529/2007లో శాంక్షన్ చేసి , 2018వ సంవత్సరంలో 725 మందికి ఇంటి స్థాలాలు ఎలాట్ మెంట్ చేసి పట్టాలు ఇచ్చారని , మాకు పట్టాలు వచ్చిన వెంటనే ఇండ్ల నిర్మాణం చేయు నిమిత్తం బేస్మెంట్లవరకు తల ఒక లక్ష రూపాయల వరకు ఖర్చు చేశామని , కాని ఈ ఏరియాలో కరెంట్ సౌకర్యం , నీటి సౌకర్యం లాంటి కనీస సౌకర్యాలు లేకపోవడం వలన మరియు కోవిడ్ - 19 లాక్ డౌన్ కూడా ఇదే సమయములో రావడంతో మా అందరికి ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో ఇండ్ల నిర్మాణం చేయలేకపోయామని రఘునాధపాలెం సర్వే నెం.218లోని ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లు కోల్పోతున్న బాధితులు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టి అట్టి విషయాన్ని అధికారులకు తెలియజేశారు . ప్రభుత్వ సహకారం కోరగా, గత ప్రభుత్వం వారు ఇంటి నిర్మాణానికి రూ.3.00 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించియున్నారు . నేషనల్ హైవే తదుపరి వచ్చిన కొత్త ప్రభుత్వంలో మాకు న్యాయం జరుగుతుందని ఎదురు చూచుచుండగా మాకు కేటాయించిన స్థలాల ప్రాంతం గుండా "నాగపూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే" నిర్మించుటకు గాను సర్వే జరిగినది . ఈ రోడ్ నిర్మాణం మా స్థలాల గుండా పోవుట వలన నిరుపేదలమైన మాకు తీవ్ర అన్యాయం జరుగుతుంది . అతి నిరుపేదలమైన , రోజువారీ కూలీలలమైన మాకు ప్రభుత్వం ఇచ్చిన ఈ స్థలాలు తప్ప వేరే ఏవిధమైన ఆధారము లేదు . కావున ప్రస్తుతం అట్టి ప్లాట్ల యందు "అమరావతి నాగపూర్ హైవే" వెళ్ళుటకు గాను సర్వే జరిగినది - దీనికి సంబంధించి రోడ్డు క్రింద మా ప్లాట్స్ పోకుండా అలైన్ మెంట్ మార్పు చేయుట గాని లేదా రొడ్డు క్రింద పోవు ప్లాట్ ఓనర్స్కు రీసర్వే చేసి కంపెన్సేషన్ గాని లేదా ఆయొక్క స్థలానికి దగ్గరలో మాకు ప్లాట్స్ ఇచ్చి రూ.5 లక్షలు గృహనిర్మాణానికి ఇప్పించగలరని కోరారు .

# ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో.**

ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల అన్నింటిని వారంలోపు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో మండల, గ్రామ స్థాయిలో సైతం తక్షణమే స్పందించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. కాగా సోమవారం (58) మంది ఫిర్యాదు దారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణ చంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.












# అమరావతి నాగపూర్ నేషనల్ హైవే అలాట్మెంట్ మార్చాలని బాధితులు ఆందోళను

**అక్షర విజేత ఖమ్మం:-**

రఘునాధపాలెం మండలం , రఘునాధపాలెం గ్రామ సర్వే నెం.218లోని ప్రభుత్వం ద్వారా . ఆర్ డి ఎస్ నంబర్ .బి /1529/2007లో శాంక్షన్ చేసి , 2018వ సంవత్సరంలో 725 మందికి ఇంటి స్థాలాలు ఎలాట్ మెంట్ చేసి పట్టాలు ఇచ్చారని , మాకు పట్టాలు వచ్చిన వెంటనే ఇండ్ల నిర్మాణం చేయు నిమిత్తం బేస్మెంట్లవరకు తల ఒక లక్ష రూపాయల వరకు ఖర్చు చేశామని , కాని ఈ ఏరియాలో కరెంట్ సౌకర్యం , నీటి సౌకర్యం లాంటి కనీస సౌకర్యాలు లేకపోవడం వలన మరియు కోవిడ్ - 19 లాక్ డౌన్ కూడా ఇదే సమయములో రావడంతో మా అందరికి ఆర్ధిక ఇబ్బందులు ఏర్పడడంతో ఇండ్ల నిర్మాణం చేయలేకపోయామని రఘునాధపాలెం సర్వే నెం.218లోని ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లు కోల్పోతున్న బాధితులు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టి అట్టి విషయాన్ని అధికారులకు తెలియజేశారు . ప్రభుత్వ సహకారం కోరగా, గత ప్రభుత్వం వారు ఇంటి నిర్మాణానికి రూ.3.00 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించియున్నారు . నేషనల్ హైవే తదుపరి వచ్చిన కొత్త ప్రభుత్వంలో మాకు న్యాయం జరుగుతుందని ఎదురు చూచుచుండగా మాకు కేటాయించిన స్థలాల ప్రాంతం గుండా "నాగపూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే" నిర్మించుటకు గాను సర్వే జరిగినది . ఈ రోడ్ నిర్మాణం మా స్థలాల గుండా పోవుట వలన నిరుపేదలమైన మాకు తీవ్ర అన్యాయం జరుగుతుంది . అతి నిరుపేదలమైన , రోజువారీ కూలీలలమైన మాకు ప్రభుత్వం ఇచ్చిన ఈ స్థలాలు తప్ప వేరే ఏవిధమైన ఆధారము లేదు . కావున ప్రస్తుతం అట్టి ప్లాట్ల యందు "అమరావతి నాగపూర్ హైవే" వెళ్ళుటకు గాను సర్వే జరిగినది - దీనికి సంబంధించి రోడ్డు క్రింద మా ప్లాట్స్ పోకుండా అలైన్ మెంట్ మార్పు చేయుట గాని లేదా రొడ్డు క్రింద పోవు ప్లాట్ ఓనర్ను రీసర్వే చేసి కంపెన్సేషన్ గాని లేదా ఆయొక్క స్థలానికి దగ్గరలో మాకు ప్లాట్స్ ఇచ్చి రూ.5 లక్షలు గృహనిర్మాణానికి ఇప్పించగలరని కోరారు .



# అధ్వానంగా మారిన చారకొండ రోడ్డు

## దుకాణాలకు దుమ్ము-వాహనదారులు అయోమయం

## పట్టించుకోని జాతీయ హైవే అధికారులు

**అక్షరవిజేత,చారకొండ:**

జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారి చారకొండ మండల కేంద్రంలో గుంతల మయంగా మారి రవాణా చేయడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.జాతీయ రహదారి చారకొండ నుండి మర్రిపల్లి వరకు బైపాస్ రోడ్డు వెడల్పు లో భాగంగా పనులు నత్తనడకన నడుస్తున్నందున, చారకొండనుండిమర్రిపల్లివరకుదాదాపు3కిలోమీటర్ల మేరా రోడ్డు గుంతలుగుంతలుగా,కంకరతేలి ఉండడంతో రవాణా చేయడానికి నానా ఇబ్బందులు పడుతూ కొన్ని సందర్భాలలో కంకర తేలి రోడ్డు గుంతలుగా ఉండటంతో ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. జాతీయ హైవే రోడ్డు అండ్ బిల్లింగ్ అధికారులు చూచిచూడునట్టు చూస్తూ పట్టించుకోవడం లేదని,కాంట్రాక్టర్లు మాత్రం నాణ్యతలేని కంకర మట్టిపోసిచేతులుదులుపుకుంటున్నారు.చారకొండలో మాత్రం గుంతలు ఉండడంతో నీరు గుంతలో చేరి వాహనాలు వెళ్ళేటప్పుడు ఏగుడు దిగుడుగా ఉండడంతో గుంతలో ఉన్న నీరు పక్కన ఉన్న దుకాణాలకు చేరడంతో వ్యాపారం చేయడానికి దుకాణదారులకు ఇబ్బందిగా మారిందని,చారకొండ రోడ్డు వెడల్పు ఎప్పుడు చేస్తారా మా ఇబ్బందులు ఎప్పుడు తీరు



తీరుతాయోని దుకాణదారులు ఎదురుచూస్తున్నారు.శనివారం అంగడి రోజున రద్దీవిపరీతంగాఉండడంతోఇటువాహనాలకు,వ్యాపారస్తులకు ఇబ్బందిగా మారిందని జాతీయ హైవే రోడ్ అండ్ బిల్డింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు పట్టించుకుని చారకొండ ప్రజల ఇబ్బందులు తీరుస్తారని కోరుచున్నారు.

# పశువుల యజమానులకు చివరి హెచ్చరిక

**అక్షర విజేత, నారాయణఖేడ్:**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ లో ప్రధాన రహదారులపై సంచరిస్తున్న పశువులను సోమవారం లోపు యజమానులు వాటిని తరలించాలని లేనిపక్షంలో అట్టి పశువులను గోశాలలకు తరలిస్తామని ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జె . జెగ్జీవన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీలో పశు వులు సంచరించడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీ పరిది లో పశువుల యజమానులు ఈ హెచ్చరికను దృష్టిలో పెట్టుకొని వాటిని వెంటనే తరలించాలని ఆదేశించారు లేనిపక్షంలో సోమవారం తర్వాత గోశాలకు పశువులను తరలిస్తామని తెలిపరచనయినది.

# ఎస్.జి.టి.యు నూతన కార్యవర్గం ఏర్పాటు



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల నూతన ఎస్.జి.టి.యు మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేసారు. కన్వీనర్ వెంకటరమణ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మోర్తాడ్ మండల ఎస్.జి.టి.యు అధ్యక్షులుగా మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా రమేష్, కార్యవర్గ సభ్యులుగా దోమల ప్రశాంత్, గౌతమి, కిరణ్ కుమార్, శ్రీనివాస్, సందీప్, పఠాని ఉదయ్ కుమార్ లతో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ నూతన పిఆర్సి పై, ఎస్.ఏ, ఎస్.జి.టి వేతనాల వ్యత్యాసాలపై, ఎస్.జి.టి పలు ఇతరత్రా సమస్యలపై పూర్తిస్థాయిలో పోరాడి, ఉద్యమాలను కొనసాగించి సమస్యలను పరిష్కరించే వరకు నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.టి.యు నాయకులు ప్రవీణ్, రాములు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల యజమానులకు చివరి హెచ్చరిక

**అక్షరవిజేత**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ లో ప్రధాన రహదారులపై సంచరిస్తున్న పశువులను సోమవారం లోపు యజమానులు వాటిని తరలించాలని లేనిపక్షంలో అట్టి పశువులను గోశాలలకు తరలిస్తామని ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జె . జెగ్జీవన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీలో పశువులు సంచరించడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీ పరిది లో పశువుల యజమానులు ఈ హెచ్చరికను దృష్టిలో పెట్టుకొని వాటిని వెంటనే తరలించాలని ఆదేశించారు లేనిపక్షంలో సోమవారం తర్వాత గోశాలకు పశువులను తరలిస్తామని తెలిపరచనయినది.

